విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శనివారం 06 సెప్టెంబరు 2025 8 పేజీలు

# దేశ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు

విశాలాంధ్ర -భీమవరం: దేశ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. శుక్రవారం జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో శ్రీ అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు, పిఏసి చైర్మన్ పులపర్తి రామాంజ నేయులు అధ్యక్షతన జరిగిన గురుపూజోత్సవంలో శాసనమండలి సభ్యులు బొర్రా గోపిమూర్తి, రాష్ట్ర మహిళల సహకార ఆర్థిక కార్పొరేషన్ ఛైర్పర్సన్ పీతల సుజాత, ఆంధ్రప్రదేశ్ మత్స్యకార సంక్షేమ, ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ కొల్లి పెద్దిరాజు, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ పద్మనాభుని మురళీమోహన్, విశిష్ట అతిథిగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తదితరులు పాల్గొన్నారు. తొలుత మాజీ రాష్ట్రపతి కీ.శే. డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రార్థన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘు రామ కృష్ణంరాజు మాట్లాడుతూ విద్యాధికుడైన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడిగా, ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా పనిచేసి ఉపాధ్యాయ వృత్తికి ఎంతో వన్నె తెచ్చారన్నారు. కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గురుపూజ మహోత్సవం సందర్భంగా అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు ఎంతో పవిత్రమైన దినం, గురువులు భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ మహోన్నత మైన వ్యక్తి ఆదర్శనీయులు అన్నారు. తొలుత బొర్డేలి పాఠశాల, పి ఎస్ఎన్ బాలికల ఉన్నత పాఠశాల, రూట్స్ పాఠశాల, ▶మిగతా 2లో..

## సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర అపూర్వం

### మంత్రి కందుల దుర్గేశ్, కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర అపూర్వమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు. స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్స వం ఘనంగా నిర్వహించారు. మొత్తం 87 మంది ప్రధానోపా ధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్స్, స్పెషల్ గ్రేడ్ టీచర్స్, ఉపాధ్యా యులు ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులను ▶మిగతా 2లో..

## ఎరువుల సరఫరాలో లోపాలుంటే వదిలేది లేదు

### వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్

విశాలాంధ్ర - ఏలూరు : ఎరువుల నిల్వలు తక్కువగా ఉన్న సొసైటీలకు వెంటనే యుద్ధప్రాతిపదికన ఎరువులు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎరువుల లభ్యత, సరఫరాలపై వ్యవసాయా ధికారులతో శుక్రవారం కలెక్టరేట్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఎరువుల పంపిణీలో వ్యవసాయాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎరువుల నిల్వలు తక్కువగా ఉన్న పెదపాడు, పెదవేగి, ఏలూరు, దెందులూరు, కలిదిండి, ముదినేపల్లి, బుట్టాయగూడెం, చింతలపూడి, ఆగిరిపల్లి, కుక్కునూరు, వేలేరుపాడు మండలా లకు తాడేపల్లిగూడెం నుండి వస్తున్న ▶మిగతా 2లో..

## ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనది

### కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర - కాకినాడ : సమాజంలో ఎంతోమంది జీవితాల్లో మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనదని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వ ర్యంలో కాకినాడ జిల్లాలో శుక్రవారం కాకి నాడ జేఎన్టీయూ అల్యూమ్ని ఆడిటోరియంలో గురుపూజోత్సవం-2025 ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీ సభ్యులు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ పట్టణ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, ట్రైనీ కలెక్టర్ మానీషా హాజరై, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 70 మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. సభను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ప్రత్యేక స్థానం ఉందని...ఉపాధ్యాయులు తమ దగ్గర ఉన్న జ్ఞానంతో ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నా రన్నారు. ఉపాధ్యాయులు తమ బోధనలతో ఎంతోమంది జీవితాల్లో మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. డీఎస్సీ పరీక్షల నిర్వహణ, ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియ, 117 జీవో, ఎన్రోల్మెంట్ ఇలా ప్రతి పనిని ప్రణాళిక ప్రకారం చేపట్టారని ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ▶మిగతా 2లో..

## కలెక్టర్ రాక...అవధుల్లేని ఆనందం

విశాలాంధ్ర-తాళ్లపూడి : ఓ సామాన్య కుటుంబానికి చెందిన దివ్యాంగురాలైన లావణ్యలక్ష్మితో మీ ఇంటికొస్తా నన్న కలెక్టర్ మాట నిలబెట్టుకున్నారు. దీంతో లావణ్యలక్ష్మి ఉక్కిరిబిక్కిరై సంభ్రమాశ్చర్యానికి గురైంది. ఆమె ఆనందానికి అవధులు లేవు. వివరాల్లోకి వెళితే తాళ్లపూడి మండలం అన్నదేవర పేట గ్రామానికి చెందిన దివ్యాంగురాలు ఆకుల లక్ష్మీ లావణ్య ఇటీవల 10వ తరగతి వార్షిక పరీక్షల్లో 500 మార్కులకు 345 మార్కులు (69%) సాధించి మొదటి శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది. ఆమె పట్టుదలకు కలెక్టర్ పి. ప్రశాంతి ఆమె ఇంటికి గురువారం స్వయంగా వెళ్లి అభినందిం చారు. ఆగస్టు 11 న బొమ్మూరు కలెక్టరేట్లో లావణ్య లక్ష్మీ కలెక్టర్ పి. ప్రశాంతిని కలిసినప్పుడు, ఆమె 'మీ ఇంటికి వస్తా' అని చెప్పిన మాటను కలెక్టర్ గుర్తుంచు కుని, తాళ్లపూడి మండల పరిధిలో పర్యటనలో భాగంగా అన్నదేవరపేట వచ్చిన కలెక్టర్కు లావణ్య లక్ష్మీ ఇదే గ్రామంలో ఉండడం గుర్తుకువచ్చి ఆమె ఇంటికి వెళ్లి లావణ్యను, ఆమె కుటుంబ సభ్యులను, గ్రామస్తులను ఆశ్చర్యానికి గురి ▶మిగతా 2లో..

## శ్రీహరిరావు ధన్యజీవి

విశాలాంధ్ర-ఏలూరు: భారత కమ్యూనిస్టు పార్టీ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి, ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు నగర కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మి ఇందిర తండ్రి చిలకలపల్లి శ్రీహరిరావు (80) అనారోగ్య సమస్యలతో శుక్రవారం తుది శ్వాస విడిచారు. సమా చారం తెలిసిన వెంటనే సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, ఏలూరు ఏరియా కార్యవర్గ సభ్యురాలు గొర్లి స్వాతి, ఏఐటీ యూసీ నాయకులు పుప్పాల కన్నబాబు పార్టీ సానుభూతి పరులు బేత శంకర్ తదితరులు శ్రీహరి రావు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డేగా ప్రభాకర్ మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో మొట్టమొదట బొగ్గు వ్యాపారం చేయడానికి అనుమతి పొందిన వ్యక్తి చిలకలపల్లి శ్రీహరిరావు అని తెలిపారు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు. ఆఖరి సంతానం అడ్డగర్ల లక్ష్మి ఇందిరా అభయ గోల్డ్ బాధితుల ▶మిగతా 2లో..

## యూరియా కోసం ఆందోళన వద్దు

జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం : పెంటపాడు మండలం ప్రత్తిపాడు గ్రామంలోని మార్కెడ్ ఎరువుల గోడౌన్‌ను శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులకు కావలసిన యూరియా, ఇతర ఎరువులు సరిపడా నిల్వలు ఉన్నాయని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దన్నారు. జాయింట్ కలెక్టర్ వెంట ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ రాజరాజేశ్వరి, ఎంఏఓ సిహెచ్. రవికుమార్, వీఆర్వో భువన తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొల్లును కలిసిన త్రిమూర్తులు

విశాలాంధ్ర -భీమవరం: ప్రతి ఒక్కరికీ సామాజిక న్యాయం అందేలా కృషి చేయాలని రాష్ట్ర గనులు, భూగర్భ,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శుక్రవారం సచివాలయంలో మంత్రి కొల్లు రవీంద్రను కృష్ణ బలిజ, పూసల అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని అర్హతలు కలిగిన గంటా త్రిమూర్తులుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నత పదవి ఇవ్వడం పట్ల హర్షం ప్రకటించారు. మొదటి నుంచి తెలుగుదేశం పార్టీలో అంకితభావంతో ప్రజా సేవ చేస్తున్న గంటా త్రిమూర్తులు కార్పొరేషన్ చైర్మన్ పదవికి అన్ని అర్హతలు కలవాడని త్రిమూర్తులును మంత్రి అభినందించారు. భవిష్యత్తు లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలనే ఆకాంక్ష ను మంత్రి వెలిబుచ్చారు.

## అల్లుడిని కొట్టి గాయపరిచిన అత్త మామలపై కేసు నమోదు

విశాలాంధ్ర-టి నరసాపురం: అల్లుడుని కొట్టి గాయపరిచిన అత్త మామలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం. జయబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బందంచర్ల గ్రామానికి చెందిన శీలారపు రవి కుమార్‌కు వివాహమైంది. ఒక బాబు సంతానం. అదే గ్రామానికి చెందిన అత్త మామలు రాచప్రోలు నక్షత్రం ప్రసాదలతో గత కొంతకాలంగా గొడవ పడుతున్నాడు.

ఈ నెల 3వ తేదీన రవి కుమార్ తన భార్యను తీసుకు రావడానికి అత్త వారింటికి వెళ్ళాడు. అత్త మామలు తమ కుమార్తెను పంపమని అల్లుడుతో గొడవ పడి మామ ఇటుక రాయితో మూతి మీద కొట్టగా రక్త గాయమైంది. అత్త కళ్ళలో పసుపు కొట్టింది. గాయపడిన రవి కుమార్ ను తండ్రి మద్ది రాముడు 108 అంబులెన్స్ లో తీసుకు వెళ్ళి చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. ఆసుపత్రి నుండి వచ్చిన సమాచారంతో శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ధన్యజీవి (1వ పేజీ తరువాయి)

పక్షాన పోరాడుతూ కమ్యూనిస్టు పార్టీ భావజాలం పట్ల ఆకర్షితులై పార్టీలో అంచలంచలుగా ఏరియా సహాయ కార్యదర్శి స్థాయికి ఎదిగారని తెలిపారు. ఆయన మృతికి సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఆనందం (1వ పేజీ తరువాయి)

చేశారు. కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, కృషి, పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించ వచ్చన్నారు. అందుకు దివ్యాంగురాలు లక్ష్మీ లావణ్య ప్రత్యక్ష నిదర్శనమని తెలిపారు. లావణ్య లక్ష్మీ మాట్లాడుతూ, కలెక్టర్ తన ఇంటికి స్వయంగా వచ్చి ఆశ్చర్యానికి గురి చేసినందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.

## ఉత్తమమైనది (1వ పేజీ తరువాయి)

అభినందించారు.

శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ విద్యావేత్తగా, తత్వవేత్తగా, ఉపరాష్ట్రపతిగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ దేశానికి ఉత్తమ సేవలు అందించారన్నారు. కుల, మత, రాజకీయాలకతీతంగా జరుపుకునే ఏకైక పండుగ ఉపాధ్యాయులు దినోత్సవం అని, భారతీయ సంస్కృతి ప్రకారం గురువులను దైవంతో సమానంగా భావిస్తామన్నారు. కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలో మానవునికి గౌరవం, మంచి గుర్తింపు దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేసే ఉద్దేశంతో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ తాను 1987 నుంచి రాజకీయాల్లో ఉన్నానని, పూర్వం ఉపాధ్యాయ వృత్తిని బతకలేక బడిపంతులు అని చెప్పుకునే వారని..నేడు బతుకు నేర్పే వృత్తిగా సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గుర్తింపు సాధించిందని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ ఐదున దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ డి.నాగార్జున, డీవైఈవోలు, ఎంఈవోలు, ఉపాధ్యాయ యూనియన్ల, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వదిలేది లేదు (1వ పేజీ తరువాయి)

500 టన్నుల యూరియాను ఆయా మండలాలలోని సొసైటీలకు, డీలర్లకు అత్యవసరంగా శుక్రవారం సాయంత్రా నికే పంపించాలని, మిగిలిన సొసైటీలు, డీలర్లకు ఎరువుల పంపిణీలో ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారు లకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. మండల పరిధిలో ప్రస్తుత ఎరువుల నిల్వలు, రానున్న వారానికి అవసరమైన ఎరువుల వివరాలను మండల వ్యవసాయాధికారి ద్వారా కలెక్టర్ ఆరా తీశారు. జిల్లాలో ఎరువులు పారదర్శకంగా ప్రణాళికాబద్ధంగా సరఫరా జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎరువుల సరఫరాలో జిల్లాలో ఎక్కడైనా అధిక మోతాదులో పంపిణీ చేసిన సంఘటనలను గుర్తిస్తే వెంటనే వాటిపై పూర్తిస్థాయి విచారణ చేసి నివేదిక సమర్పించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఎరువుల పంపిణీలో ఎటువంటి సమస్యలు లేకుండా మార్క్ ఫెడ్ శాఖతో సమన్వయం చేసుకుని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కల్తీ ఎరువుల బారిన రైతులు పడకుండా గుర్తింపు పొందిన దుకాణాలలో మాత్రమే కొనుగోలు చేసి బిల్లులను తప్పనిసరిగా అడిగి తీసుకోవాలని రైతులకు తెలియజేయాలన్నారు. వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ బాషా, డిసివో శ్రీనివాస్,మండల వ్యవసాయాధికారులు, మార్క్ ఫెడ్ అధికారులు టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

## అపూర్వం (1వ పేజీ తరువాయి)

అందుకున్నారు. ఈ సందర్భంగా కందుల దుర్గేశ్ మాట్లాడుతూ సమాజం ఉన్నతంగా ఎదిగేలా ఉపాధ్యాయులు తమ బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. గురువులను కించపరిచే భాష వాడరాదని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి దిశగా సాగుతోందని తెలిపారు. జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, ఒక వ్యక్తి సాధనతో ఎలాంటి ఉన్నత స్థాయికి చేరుకోవచ్చో సర్వేపల్లి రాధాకృష్ణ ప్రత్యక్ష నిదర్శనం అన్నారు. ఉపాధ్యాయ వృత్తి నోబెల్ వృత్తి అని పేర్కొన్నారు. మన జీవితాన్ని ప్రభావితం చేసే వ్యక్తి ఉపాధ్యాయుడేనని, అందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల ప్రభావం ఎప్పటికీ నిలిచిపోతుందని, వారు బోధించే అంశాలు తెలిసో తెలియకో జీవితంపై చెరగని ముద్ర వేస్తాయని అన్నారు. సభాధ్యక్షులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, తల్లిదండ్రుల తర్వాత పిల్లల జీవితాలను మలిచే గొప్పవారు ఉపాధ్యాయులని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక శ్రద్ధ ఉందని తెలిపారు. ఈ సందర్భంగా లాలా చెరువు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని జుహితా కామన్వెల్త్ గేమ్స్‌లో 69 కేజీ విభాగంలో 96 కేజీలు బరువెత్తి గోల్డ్ మెడల్ సాధించడాన్ని ప్రస్తావించారు. ఆమెను ప్రోత్సహిస్తే భవిష్యత్తులో ఒలింపిక్ పతకాన్ని సాధించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, “మేమందరం మీ విద్యార్థులమే” అంటూ ఉపాధ్యాయులకు నమస్కారాలు తెలిపారు.

అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ విద్యావిధానంలో సృజనాత్మకతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. భారతీయ సంస్కృతి, వ్యక్తిత్వ వికాసానికి ఉపాధ్యాయులు మార్గదర్శకులని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు, ఉత్తర్వులను అమలు చేయడంలో ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆర్. కృష్ణనాయక్, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, అడిషనల్ ఎస్పీ సుబ్బ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కీలకం (1వ పేజీ తరువాయి)

ఎ ఆర్ కె ఆర్ మున్సిపల్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యారంగంలో విశేష కృషి చేసిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి పూలమాల వేసి, శాలువా కప్పి, మెమెంటో, ప్రశంసా పత్రం అందజేసి సన్మానించారు. సమావేశంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కె. నాగేశ్వరరావు, కోపరేటివ్ చైర్మన్ నాగరాజు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, సమగ్ర శిక్ష ఏపిసి పి.వై శ్యాంసుందర్, సహాయ సంచాలకులు సత్యనారా యణ, భీమవరం, తణుకు ఉప విద్యాశాఖ అధికారులు, మధ్యాహ్న భోజనం కోఆర్డినేటర్ కృష్ణారావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది, ఉత్తమ ఉపాధ్యాయులు, వారి కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

## నాగవాసుకు సత్కారం

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : ఇటీవల అథ్లెటిక్స్ వాకింగ్ ఐదు కిలోమీటర్ల ప్రపంచ పోటీలలో తలపడి భారతదేశం నుండి రెండవ స్థానంలో నిలిచిన కొయ్యలగూడెం గ్రామానికి చెందిన సుంకర నాగ వాసు నాయుడు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌గా ఎంపిక కావటం ఎంతో ఆనందంగా ఉందని కొయ్యలగూడెం మానవతా శాఖ అధ్యక్షులు ఎం.రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా మానవతా శాఖ సభ్యులతో కలిసి శుక్రవారం మానవతాశాఖ కార్యాలయం వద్ద నాగ వాసును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముప్పనపల్లి వెంకటేశ్వరరావు, నిడదవోలు రామారావు, కంభంపాటి సాయి కృష్ణ, నక్క బాబీ, వి ఎస్ఎన్ స్వామి, మట్టే శ్రీను, టెలిఫోన్ శేఖర్, రాము తదితరులు పాల్గొన్నారు.

**కన్నాపురం రేంజ్ సిబ్బంది సత్కారం**

కన్నాపురం అటవీ క్షేత్రంలో ఇటీవల జర్మనీ దేశంలో జరిగిన వరల్డ్ ఛాంపియన్ గేమ్స్ -2025 లో రేస్ వాక్ (5 కి. మి) విభాగంలో వెండి పతకం సాధించి భారత దేశ ఖ్యాతిని పెంచిన అటవీశాఖ అధికారి ఎఫ్ ఎస్ ఓ ఎస్ నాగ వాసు నాయుడును కన్నాపురం రేంజ్ సిబ్బంది కన్నాపురం రేంజ్ అధికారి ఎస్‌కే వలి అధ్యక్షతన సన్మానించారు. భారత దేశం కు అంతర్జాతీయ స్థాయిలో వెండి పతకం సాధించడం ఎంతో గర్వంగా ఉంది అని వాసు నాయుడు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ క్వార్టర్ ఎఫ్ ఓ బి.దినేష్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జే.ప్రభాకర్, ఎఫ్ఎస్ఓ లు ఎండి కరీం, బి.పోసారావు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరుద్ర తెలుగు సాహిత్యానికి వరం

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: ఆరుద్ర శతజయంతి, ఉపాధ్యాయ దినోత్సవం తెలుగు సాహితి సమాఖ్య ఆధ్వర్యంలో ధన రెసిడెన్సీలో జరిగింది .సభకు సాహితీ సమాఖ్య అధ్యక్షులు మండా బ్రహ్మాజీ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సాహితీ సమాఖ్య గౌరవాధ్యక్షులు ఈతకోట భీమ శంకర్రావు (తాతాజీ) జ్యోతి ప్రజ్వలన గావించి సభా కార్యక్ర మాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సమగ్ర ఆంధ్ర సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన ఆరుద్ర తెలుగు సాహిత్యానికి ఒక వరం అని వక్తలు పేర్కొన్నారు.డాక్టర్ పసుపులేటి రామచంద్రరావు, ప్రవా శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి టివి రామకృష్ణ, వేమూరి శ్రీనివాస్, పిటి వెంకన్న, గరికపాటి బాపయ్య శర్మ, మండపల్లి నాగేంద్ర, తెలుగు సాహితీ సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఫైలు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించు కొని పదిమంది ఉపాధ్యాయులను సత్కరించారు.

## గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ డైరెక్టర్‌గా పల్లె శ్రీను

విశాలాంధ్ర-లింగపాలెం: రాష్ట్ర గ్రీనింగ్,బ్యూటిఫికేషన్ సంస్థ డైరెక్టర్‌గా చింతలపూడి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, కొన్నిజర్లకు చెందిన పల్లె శ్రీనును నియమించారు. డైరెక్టర్‌గా నియమితులైన ఈయనను కూటమి నాయకులు అభినందిస్తున్నారు.

## ఎంపీ కార్యాలయంలో గురుపూజోత్సవం

**విశాలాంధ్ర - ఏలూరు :** మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఏలూరు శాంతినగర్ లో ఉన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయంలో గురుపూజ మహోత్సవం వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. తల్లి తండ్రి తర్వాత గురువే ప్రతి విద్యార్థికి ముఖ్య మని, నిస్వార్ధంగా పనిచేస్తూ

విద్యార్థులకు జ్ఞానాన్ని నేర్పుతూ, వారిని ఉన్నత స్థానాలకు తీసుకెళ్లే గురువులను సన్మానించుకోవడం మన బాధ్యత అని ఎంపీ మహేష్ అన్నారు. ఈ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తమకు సత్కారం ఏర్పాటు చేసిన ఎంపీకి ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. నియోజక వర్గ అభివృద్ధి కోసం నిరంతరం తపిస్తూ పనిచేస్తున్న పుట్టా మహేష్ కుమార్ వంటి నేత తమ ఏలూరు పార్లమెంటుకు ఎంపీగా ఉండటం తమ అదృష్టంగా భావిస్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమం అనంతరం కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు, విద్యార్థీ విద్యార్థినులకు స్వీట్లు పంపిణీ చేశారు.

## గురువులకు కృతజ్ఞతగా గురుపూజోత్సవం

### ఏఎస్పీ సూర్యచంద్రరావు

**విశాలాంధ్ర - ఏలూరు :** మనందరి జీవితాలను తీర్చిదిద్దే గురువులకు కృతజ్ఞతగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న భారత దేశంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటామని ఏఎస్పీ ఎన్.సూర్య చంద్ర రావు అన్నారు. స్థానిక అమీనా పేటలో ఉన్న శ్రీ సురేష్ చంద్ర

బహుగుణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద గల పోలీస్ కళ్యాణ మండపంలో గురు పూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతదేశ మాజీ రాష్ట్రపతి, గొప్ప తత్వవేత్త, పండి తుడు మరియు ఉపాధ్యాయుడు అయిన డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతి వేడుకలను జరుపుకొని విద్యార్థులు తమ గురువు లకు కృతజ్ఞతలు తెలుపుకుంటారని వివరించారు. విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేయడంలో ఉపాధ్యాయులు పోషించిన కీలక పాత్రను ఈ రోజు గుర్తుచేస్తుందన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు చేస్తున్న నిస్వార్థ సేవకు మనం ఇచ్చే గౌరవం అన్నారు. ఈ కార్యక్ర మంలో శ్రీ సురేష్ చంద్ర బహుగుణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు వి.స్రవంతి, జి.వర ప్రసాద్, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా రవికుమార్

**విశాలాంధ్ర -భీమవరం:** కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా బోణం రవికుమార్ ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తనకు ఇచ్చిన బాధ్యత లను సక్రమంగా నిర్వర్తించి రైతాంగ సమస్య లపై, ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తన పదవికి సహకరించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.ఎస్.షర్మిల, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు, మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు, భీమవరం ఇన్‌ఛార్జ్ అంకెం సీతారామ్, నరసాపురం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కె.బి.ఆర్.నాయుడు, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మల్లినీడి బాబ్జిలకు కృతజ్ఞతలు తెలిపారు.

### పేరుమార్పు

ఏలూరు జిల్లా, ఏలూరు పట్టణము లక్ష్మివారపుపేట నియర్ ఎ.ఆర్.డి. జి.కె.ఎం. హైస్కూల్ ఎదురు సందులో గల డోర్ నెం. 17-5-9లో నివాసం ఉంటున్న **చింతల విజయ బెర్నార్డ్, భర్త చింతల బెర్నార్డ్ సత్యస్వరూప్** అను నేను నా పేరును **గోడి విజయ** అని మార్చుకున్నాను. పాస్‌పోర్టుతో పాటు భవిష్యత్తు అవసరాల కోసం నా పేరును గోడి విజయగా మార్చుకున్నాను.

### పాస్‌పోర్ట్ పోయినది

**గొల్లిపెల్లి మహాలక్ష్మి , W/o. రాజు, డోర్ నెం. 1-97/1, ఆది ఆంధ్రపల్లె, పాందువ్వ (గ్రా), ఉండి (మం), పశ్చిమగోదావరి జిల్లా, నేను ది.25.08.2025 తేదీన ఆరేడు నుంచి పాందువ్వ ఆటోలో వెళ్తుండగా నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం.V4829141 బ్యాగులో నుండి పడిపోయినది.**

**ఎంత వెదికననూ దొరకలేదు.కావున ఎవరికైననూ దొరికిన ఎడల పైన తెలిపిన చిరునామాకు అందజేయగలరు.**

## ఆర్టీసీ లైసెన్స్‌డ్ పోర్టర్స్ సమస్యలు పరిష్కరించాలి

### ఏఐటీయూసీ ఏలూరు నగర అధ్యక్షులు కృష్ణమాచార్యులు

**విశాలాంధ్ర-ఏలూరు:** ఆర్టీసీ లైసెన్సుడ్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ఏలూరు నగర అధ్యక్షులు కె. కృష్ణమాచార్యులు డిమాండ్ చేశారు. ది ఆర్టీసీ లైసెన్స్ పోర్టర్స్ ఏలూరు శాఖ సమావేశం తమ్మిశెట్టి రమణయ్య అధ్యక్షతన కొత్త బస్టాండ్ వద్ద జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఏఐటియుసి నగర అధ్యక్షులు కొంపల్లి కృష్ణమాచార్యులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా లైసెన్స్‌డ్ పోర్టర్స్ ఆర్టీసీ కార్గో విభాగంలో పనిచేస్తూ కార్గో అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఏళ్ల తరబడి ఈ రంగంలో సరుకులు ఎగుమతి, దిగుమ తులు చేసి అనేకమంది కార్మికులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని విచారం వ్యక్తం చేశారు. కార్మికుల సంక్షేమం కోసం హెల్త్ కార్డులు ఇచ్చి, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు ఉప్పులూరి హేమశంకర్ మాట్లాడుతూ

తరాలుగా లైసెన్స్‌డ్ పోర్టర్స్ ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని వారి సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏలూరు కొత్త బస్టాండ్ కార్గో పాయింటులో షెడ్డు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వేముల వెంకటేష్, చంద్రగిరి ప్రశాంత్, యేసు రాజు, వేములు సాయిరామ్, కొమ్మిరి దుర్గ రాజు,తురక వెంకట రమణ, గాలి అంజి తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో పాలకులు విఫలం

**విశాలాంధ్ర-ఏలూరు:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారని సీపీఐ కామవరపుకోట మండల కన్వీనర్ టీవీఎస్ రాజు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం కొత్తూరులో టీవీఎస్ రాజు నివాసంలో సీపీఐ మండల కన్వినింగ్ కమిటీ సమావేశం మండల కమిటీ సభ్యుడు గుమ్మడి లక్ష్మీనారాయణ అధ్యక్షతన శు క్రవారం జరిగింది.

సమావేశంలో టీవీఎస్ రాజు మాట్లాడుతూ మౌలిక సమస్యలను పక్కనపెట్టి సూపర్ సిక్స్ పేరుతో కూటమి ప్రభుత్వం ప్రజలతో ఆటలాడుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదాని స్మార్ట్ మీటర్లు పెట్టి విద్యుత్ వినియోగదారులపై పెనుభారం మోపటాన్ని విద్యుత్ వినియోగ దారులు చూస్తూ ఊరుకోరని వామపక్షాల ఆధ్వర్యంలో వినియోగదారులంతా ఏకమై ఓటమి ప్రభుత్వాన్ని కూల్చివేస్తారని హెచ్చరించారు. ఇల్లు లేని పేదలకు మూడు సెట్లు ఇచ్చి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు సంపన్న వర్గాల బ్యాంకు ఖాతాలో ఉన్న కోట్లాది రూపాయలను వెలికి తీసి ప్రతి పేదవాని బ్యాంక్ అకౌంట్‌లో 15 వేల రూపాయలు వేస్తామని నమ్మ బలికిన నరేంద్ర మోడీ మాటలు నీటి మూటలు అయ్యాయని విమర్శించారు. ఈ సమావేశంలో మండల కో కన్వీనర్ గుద్దేటి సత్యనారా యణ, కమిటీ సభ్యులు ఎడ్లపల్లి రఫాయిల్, శ్రీనివాసరావు బొడ్డు సిద్ధు, కరేటి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కొరత లేకుండా అందించాలి

**విశాలాంధ్ర - గణపవరం:** రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరత సమస్యలపై వైఎస్ఆర్ పార్టీ రైతులకు అండగా ఉంటుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిఎసి సభ్యులు,ఉంగుటూరు మాజీ శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు.

శుక్రవారం బువ్వనపల్లిలోని వైయస్సార్ పార్టీ కార్యాల యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లా డుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతన్నలు పడుతున్న యూరియా కష్టాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఈనెల 9వ తేదీన ఉంగు టూరు నియోజకవర్గ స్థాయి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,

నాయకులు, కార్యకర్తలతో కలిసి ఏలూరులోని ఫైర్ స్టేషన్ వద్ద గల దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్దకూ చేరుకొని ఆయనకు నివాళులర్పించి, అనంతరం శాంతియుతంగా ర్యాలీగా వెళ్లి ఆర్డీఓకి వినతి పత్రం సమర్పిస్తామని తెలి పారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలో ఉన్న వైఎస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతలపూడి ఏఎంసీ చైర్మన్ జనసేనకు కేటాయింపు

**విశాలాంధ్ర-లింగపాలెం :** చింతలపూడి ఏఎంసి చైర్మన్ పదవి జనసేనకు కేటాయించటం పట్ల ఈపార్టీ శ్రేణులలో ఆనందం వ్యక్తం అవుతున్నది. చింతలపూడి ఏఎంసీ చైర్మన్‌గా చీదరాల దుర్గ పార్వతిని అధిష్టానం నియమిం చింది. చింతలపూడి మండలానికి జనసేన అధ్యక్షునిగా పనిచేస్తున్న మధుబాబు శ్రీమతిని చైర్మన్‌గా నియమించారు. దీంతో ఈ పార్టీలో నూతనోత్తేజం పెల్లుబుకు తోంది. కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్న జనసేనకు ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిందని ఈ

పార్టీ నాయకులు అంటున్నారు. చింతలపూడి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పట్టు ఉంది. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా నియోజకవర్గంలో తెలుగు దేశానికి బలమైన క్యాడర్ ఉంది. 2024లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో పోటీ చేయటం కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన సొంగ రోషన్ కుమార్ ఎమ్మెల్యేగా విజయం సాధించటం తెలిసిందే. తెలుగుదేశం పార్టీకి బలమైన క్యాడర్ ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యమైన జనసేనకు ఏఎంసి చైర్మన్ ఇవ్వటాన్ని కొందరు కూటమి నాయ కులు స్వాగతిస్తున్నారు. ఈ పరిణామం జనసేన పార్టీలో నూతనోత్తేజం కలిగించిందనటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.

**నిరాశ:** ఏఎంసీ చైర్మన్ పదవి కోసం తెలుగుదేశం పార్టీకి చెందిన ఆశావహులు చివరి వరకు పోరాడుతూనే ఉన్నారు. కొన్ని రోజుల క్రితమే ఈ పదవిని జనసేనకు కేటాయించినట్లు అధిష్టానం నుంచి సంకేతాలు వచ్చాయి. తెలుగుదేశం వారు ఈ పదవి కోసం తమ వంతు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అయినప్పటికీ అధిష్టానం జనసేనకే దీన్ని కేటాయించింది.దీంతో తెలుగుదేశం పార్టీలోని ఆశావాహులు తీవ్ర నిరుత్సాహానికి గురవుతున్నారు.

## ఘనంగా ఈద్ మిలాద్ ఉన్‌నబి

**విశాలాంధ్ర - గణపవరం:** ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఈద్ మిలాద్ ఉన్ నబి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శు క్రవారం గణపవరం గ్రామంలో ఉన్న మసీదులో మండలంలో ఉన్న ముస్లిం సోదరులు అందరూ

మసీదుకు వచ్చి ప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మసీదు పెద్ద గురువు హఫీజ్ అర్మన్ రాజ ఖాద్రీ, చిన్న గురువు ఫరూఖ్ మస్జిద్ కమిటీ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇస్మాయిల్,షేక్ నాగుర్, షేక్ బషీరుద్దీన్, మొహమ్మద్ జాని, షేక్ జాని, కమురుద్దీన్ పింటూ సాహెబ్ మొహమ్మద్ నృద్దిన్ తదితరులు పాల్గొన్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపు కున్నారు. నమాజ్ అనంతరం పోలీస్ సెంటర్ వరకు శాంతియుతంగా ర్యాలీ చేశారు.

## ఉపాధ్యాయులు సమాజ మార్గదర్శకులు

**విశాలాంధ్ర-జీలుగుమిల్లి :** ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులని పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజు అన్నారు. శు క్రవారం ఎంఈఓ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు .ఈ సందర్భంగా

ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందించే నిస్వార్థ సేవలను సమాజం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, ఎంఈఓలు కే శ్రీనివాసరావు, బుచ్చిరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పది

- ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం
- పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, జిల్లా ఎస్పీ కిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి

**విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు:** ఏలూరు జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం - 2025 సందర్భంగా నిర్వహించిన గురు పూజోత్సవం ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె పి ఎస్ కిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, ఏలూరు ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, నగర పాలక సంస్థ కో ఆప్షన్ మెంబర్ ఎస్.ఎం. ఆర్.పెదబాబు తదితరులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి మా తెలుగుతల్లికి మల్లెపూదండ ప్రార్థన గీతంతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, జిల్లా ఎస్పీ కె పి ఎస్ కిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా 28 మంది ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను సత్కరించారు. స్కూల్స్ ఎక్సలెన్స్ అవార్డ్స్ కింద జిల్లాలోని బెస్ట్ ఐదు స్కూల్స్ కింద పెదవేగి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం, ఏలూరు సెయింట్ థెరీసా బాలికోన్నత పాఠశాల, ఏలూరు ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య మున్సిపల్ హై స్కూల్, పెదపాడు మండలం పుట్లూరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం, దెందులూరు మండలం కొవ్వలి జిల్లా పరిషత్ హై స్కూల్ లకు అవార్డులను అందించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి సమాజానికి ఉత్తమ పౌరులను అందించే అనిర్వచనీయమైన పాత్రను ఉపాధ్యాయులు పోషిస్తున్నారన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 5వ తేదీ అంటేనే ఒక పండుగని, ఆరోజు మనలో విజ్ఞాన జ్యోతులు వెలిగించిన ఉపాధ్యాయులు గుర్తు కొస్తారని ఆమె పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఆదర్శాల నుంచి ఎందరో స్ఫూర్తి పొందుతున్నారన్నారు. తొలుత గండికోట రాజేష్ శిష్య బృందం కూచిపూడి నృత్యాలు చేసారు. ఈ కార్యక్రమంలో డిఈఓ యం.వెంకటలక్ష్మమ్మ, జడ్పీ సీఈఓ శ్రీహరి, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటప్పయ్య, పలువురు యం.ఈ.వో లు, ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

**లింగపాలెం:** ధర్మాజీగూడెం అనన్య పాఠశాలలో జరిగిన గురుపూజోత్సవంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దివంగత రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ

చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గురుపూజోత్సవాన్ని పవిత్రంగా చూడాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. గురువులను గౌరవించాలని, గురువులుగా ఉన్న వారంతా సమాజానికి మార్గదర్శకంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా అనన్య పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనన్య పాఠశాలల యాజమాన్యం రాంబాబు దంపతులు, ఉపాధ్యాయ సిబ్బంది, వివిధ హోదాలలో ఉన్న ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

**కొయ్యలగూడెం :** మండలంలోని రేపల్లె వాడలో మేధా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పాఠశాల అధినేత నల్లూరి

మధు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 60 మంది ఉపాధ్యాయులను శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ధనరాజు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**మానవత ఆధ్వర్యంలో :** మానవత కొయ్యలగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు 16 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా సత్కరించి బహుమతి

ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రామకృష్ణ, కార్యదర్శి చంటి, కోశాధికారి రాము, నక్క బాబి, నిడదవోలు రామారావు, వివిఎన్ విద్యా సంస్థల అధినేత స్వామి, ముప్పనపల్లి వెంకటేశ్వర, టెలిఫోన్ శేఖర్, ఎగ్జిక్యూటివ్ మెంబరు మట్టె శ్రీను, కంభంపాటి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**డిఎన్ఆర్ న్యాయ కళాశాలలో :** ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన సర్వేపల్లి రాధాకృష్ణన్ స్ఫూర్తితో విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాలని భీమవరం డిఎన్ఆర్ న్యాయ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ చిట్టూరి అశోక్ కుమార్ అన్నారు. కళాశాలలో శుక్రవారం గురుపూజోత్సవం

నిర్వహించి ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి నిర్మాణంలో భాగం పంచుకునేలా విద్యార్థులను నడిపించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల అధ్యాపకులు చెల్లబోయిన రంగారావు, వీర్రాజు, భాస్కరరావు, ఎం.చిత్రభాను, స్వాతి, వాణి, పి.అమూల్యరావు తదితరులను సత్కరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

**కేంద్ర మంత్రి క్యాంపు కార్యాలయంలో :** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. శుక్రవారం ఆయన నివాసం వద్ద రక్షా దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవంలో పాల్గొన్నారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ, ఉమ్మడి

పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులకు పండ్లు, వస్త్రాలు అందజేసి, శాలువాతో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ సత్కరించారు. కార్యక్రమంలో రక్షా దళ్ వ్యవస్థాపకులు మంగదొడ్డి మహేంద్ర, తవ్వల రాంబాబు, గుండా సూర్యనారాయణ, చందు బాబూరావు, చెన్ను బాబూరావు, కొప్పినీడి బాబి, చల్ల రాము, కాయిత సురేంద్ర, షేక్ రాజు, భోవర్ధన్, భూపతిరాజు సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

**భీమవరం:** సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని, వృత్తిలో కెల్లా అతి ముఖ్యమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని భీమవరం లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బొండా రాంబాబు, అల్లు తులసి ప్రసాద్, ట్రెజరర్ కనకర్ల విజయ రామకృష్ణ అన్నారు. ఏపీ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్

కార్యాలయంలో లయన్స్ అంతర్జాతీయ 3వ వైస్ ప్రెసిడెంట్ ఎండార్సీ లయన్ విజయ్ కుమార్ రాజు పుట్టినరోజు వేడుకలు, గురుపూజోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. అనంతరం 8 మంది సీనియర్ ఉపాధ్యాయ లను సత్కరించారు. భీమవరం ఫెమినా లయన్స్ క్లబ్ అధ్యక్షులు భూపతిరాజు ఐశ్వర్య, ప్రీతి చేకూరి, కనకర్ల నాగమణి, వబిలిశెట్టి కనకరాజు,నడింపల్లి మహేష్,అల్లు రామకృష్ణ,కంతేటి వెంకటరాజు, కోట్ల నాని,పులఖండం మధు,సుభద్ర దేవి,మహ్మద్ సరోజిని పాల్గొన్నారు.

**నరసాపురం :** ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని, వారే దేశానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తులను తయారు చేయగలరని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. నరసాపురం శ్రీ

సూర్య జూనియర్ కళాశాల లో శుక్రవారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని టీచర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.శ్రీ సూర్య కళాశాల పూర్వ విద్యార్థులు గత రెండు సంవత్సరాలలో 35కు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అభినందనీయమన్నారు. గౌరవ అతిథి, ఆర్డీవో దాసి రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడినప్పుడే అద్భుత ఫలితాలు సాధించగలరన్నారు. లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలన్నారు. విశిష్ట అతిథి, ప్రముఖ గజల్ రచయిత గజల్ గాంధీ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాల బారిన పడకుండా, విద్యా, ఉద్యోగ, ఉపాధి ప్రణాళిక ఏ విధంగా నిర్మించుకోవాలి, తల్లిదండ్రుల పట్ల వృద్ధాప్యంలో ఏ విధంగా నడుచుకోవాలి అనే అంశాల గురించి చక్కని గజల్స్ ద్వారా విద్యార్థులకు సందేశాన్ని అందించారు. అనంతరం అధ్యాపకులు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఏ ఆర్ ఎస్ కుమార్, అకడమిక్ అడ్వైజర్ బి.రామచంద్రారెడ్డి, డాక్టర్ ఫాజిల్, డాక్టర్ కె జానకిరామ్, డాక్టర్ ఆర్. సతీష్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి.పుల్లారావు, డిగ్రీ అకడమిక్ ప్రిన్సిపల్ టి.కృష్ణ గుప్తా, వేణుగోపాల్, సిహెచ్. కరుణ కుమార్, జె. సుబ్బారావు, డి. సురేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**వైఎన్ కళాశాలలో :** స్థానిక శ్రీ వైఎన్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల

సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ అందే రామ్ సతీష్ మాట్లాడుతూ మన జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదన్నారు. పిల్లలు ఎదిగే సంవత్సరాలలో వారు తల్లిదండ్రుల దగ్గర కంటే ఉపాధ్యాయుల దగ్గరే ఎక్కువ కాలాన్ని గడుపుతారని తెలిపారు. పిల్లలను ఉన్నతులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులది ప్రత్యేక పాత్ర ఉందన్నారు. అనంతరం కళాశాల జాగ్రఫీ అధ్యాపకులు బి. ఎన్. ఎస్. వి. ప్రసాద్, బయో టెక్నాలజీ అధ్యాపకులు జి. శ్యాంబాబు లను సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల గవర్నింగ్ బాడీ సభ్యులు డాక్టర్ కె. ఎస్. నారాయణ వర్మ, ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు, వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకటరత్నం, డాక్టర్ కె ఎస్ వి రంగారావు, డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

**వీరవాసరం:** విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకులు ఉపాధ్యాయు లేనని వీరవాసరం కళాపరిషత్ అధ్యక్షుడు గుండా

రామకృష్ణ తెలిపారు. యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్, వనితా క్లబ్, వీరవాసరం కళాపరిషత్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాపరిషత్ అధ్యక్షుడు గుండా రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిబిఐ ఏఎస్పీ బండి పెద్దిరాజు మాట్లాడుతూ భావిభారత విద్యార్థులకు బంగారు భవిష్యత్తును ఇచ్చేది ఉపాధ్యాయులేనని అన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులు ఎన్.భవాని, జుత్తిగ శ్రీనివాస్, కె.శ్రీనివాస్, వీరవల్లి భారతి, ఎన్. సతీష్, జడ్డు లక్ష్మీ, చించినాడ శివకుమార్, వాకల రాంబాబు, గ్రంధి రామానుజారావు, లఘు చిత్రాల దర్శకుడు అడబాల రాజు, చిన్నారులకు కోలాటం నేర్పుతున్న ఎ. అన్నపూర్ణ లను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పిం చారు. కార్యక్రమంలో జవ్వాది శ్రీనివాస్, కె.గోపాలకృష్ణ, పాలా ఆంజనేయులు, కె.సూర్యనారాయణ, జుత్తిగ శ్రీనివాస్, డా. బి.లక్ష్మీ కళ్యాణి, నాగేంద్ర, కె.వేణు, కె.విజయలక్ష్మి, కెవిఎల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**సాంస్కృతిక కళాకేంద్రంలో:** రాయకుదురు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు కానుకొలను శ్రీనివాసరావు జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎంపికయ్యారు. శుక్రవారం భీమవరంలో అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కళా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వ ర్యంలో జరిపిన గురుపూజో త్సవ కార్యక్రమంలో ఆయనను

ఘనంగా సన్మానించినట్లు ప్రథమ సహాయకులు కాయల వీరాస్వామి తెలిపారు. శ్రీనివాసరావును కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఉప సభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు, పిడిఎఫ్ ఎమ్మెల్సీ గోపిమూర్తి, పీతల సుజాత, డీఈవో తదితరులు మెమెంటో, దుశ్శాలువా, సర్టిఫికెట్ తో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాయల వీరాస్వామి, కె.వి.డి. ప్రసాద్, ఆకుల శ్రీనివాస్, వి.శేఖర్, సాకా వరప్రసాద్ పి.గురుమూర్తి, అంగర వేణు తదితరులు పాల్గొన్నారు.

**గణపవరం:** గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాలలోని డిగ్రీ రెండవ, మూడవ సంవత్స రం విద్యార్థులందరూ కలిసి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి

నిర్మల కుమారిని, సీనియర్ అధ్యాపకులను, అధ్యాపక బృందాన్ని ఘనంగా సత్కరించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చేసిన సేవల్ని వారు పొందిన గౌరవాన్ని గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. స్వరూపరాణి, కె.వి గణేష్ కుమార్, డాక్టర్ సిహెచ్ చైతన్య, డాక్టర్ జి. వెంకట్రావు, డాక్టర్ సిహెచ్ అనురాధ, డాక్టర్ జివి శారదా దేవి, డాక్టర్ జి. వెంకటరమణ, పి. భాస్కరరావు, మోహిన్ అన్సారీ, డాక్టర్ షేక్ పర్వీన్, తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీలను విజిలెన్స్ అధికారుల తనిఖీ

విశాలాంధ్ర-తాళ్లపూడి : యూరియా సరఫరా జరగటం లేదంటూ రైతులు ఆందోళన చేస్తున్న నేపధ్యం లోనే తాళ్లపూడి మండలంలోని పలు సహకార సంఘాలను విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తాళ్లపూడి మండలం తాడిపూడి విశాల సహకార సంఘం, అన్నదేవరపేట సహకార సంఘాలను విజిలెన్స్ సి.ఐ. మధుబాబు ఆయన సిబ్బంది ఈ తనిఖీలలో పాల్గొన్నారు. ఎక్కడ ఎటువంటి యూరియా నిల్వలు లేవని వెల్లడించారు. రెండు సహకార సంఘాల ప్రతినిధులు కార్యదర్శులు రామచంద్రం, శ్రీనివాస్లు, వ్యవసాయ అధికారిణి రుచిత తదితరులు విజిలెన్స్ అధికారులుతో హాజరయ్యారు.

## సరస్వతి విద్యానికేతన్‌లో ఉపాధ్యాయ దినోత్సవం

విశాలాంధ్ర- కోరుకొండ: సరస్వతి విద్యానికేతన్ శ్రీరంగపట్నంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా కరస్పాండెంట్ పెనకటి శివాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్పీచ్ , వ్యాస రచన పోటీలు, డ్రాయింగ్ ఫోటోలు, ఉపాధ్యాయ వ్యాసదారణలతో విద్యార్థులు టీచింగ్ చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం ఇద్దరు ఉపాధ్యాయులకు సన్మానం చేసి ఉత్తమ ఉపాధ్యాయులుగా సత్కరించడం జరుగుతుం దన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం. జి. రాజా, కె కుమారి, తేజస్విని, శివరామకృష్ణ, పోశయ్య, రమ్యకృష్ణ, హైమావతి,లావణ్య, సురేఖ, వరలక్ష్మి, తరుణ, నూకరత్నం, దయానా, సరిత, జగదీశ్వరి, రూప తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

విశాలాంధ్ర - నిడదవోలు : సీఎం సహాయ నిధి పేద రోగికి వరం లాంటిదని ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు అన్నారు. రూ. 30,78,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను వేలివెన్ను పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు బూరుగుపల్లి శేషారావు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వైద్యం అందక ఏ ఒక్కరు ప్రాణాపాయస్థితికి వెళ్లకూడదని వారిని ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి పేద రోగుల పాలిట సంజీవని వంటి దన్నారు. నిడదవోలు నియోజకవర్గం నిడదవోలు, ఉండ్రాజ వరం, పెరవలి మండలంలో ఇటీవల వివిధ అనారోగ్యాల కారణాలతో హాస్పిటల్ బిల్లు నిమిత్తం సీఎంఆర్ఎఫ్‌కి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి భాష్యం స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ పి పేరయ్య నాయుడు మాట్లాడుతూ భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా పనిచేసిన, ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. అత్యంత గౌరవం వృత్తి సంతృప్తిని ఇచ్చేది ఉపాధ్యాయ వృత్తి అని ప్రతి విద్యార్థి విజయం వెనుక ఉపాధ్యాయుని ప్రోత్సాహం ఉంటుం దన్నారు. భాష్యం జోనల్ ఇంచార్జ్ వి.ఆంజనేయులు ఉపాధ్యాయులను సత్కరించారు. భాష్యం చాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షబానా వైస్ ప్రిన్సిపల్స్ పి వెంకటేశ్వరరావు సుదిషా ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పనులు పూర్తిచేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : జిల్లా కలెక్టర్, కమిషనర్ (F.A.C) పి. ప్రశాంతి శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రాజమహేంద్రవరం నగరంలోని పద్మావతి నగర్, హుకుంపేట ప్రాంతాలను సందర్శిం చారు. ముందుగా పద్మావతి నగర్ పార్కును పరిశీలించిన కలెక్టర్, అక్కడ ఉన్న స్విమ్మింగ్ పూల్ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పూల్ వద్ద Do s & Donts సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, నేషనల్ హైవే వైపున లైటింగ్ నేమ్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. తదుపరి హుకుంపేటలో నిర్మాణంలో ఉన్న 50.6 MLD సివరేజీ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను పరిశీలించారు. ఈ పనులను డిసెంబర్ నాటికల్లా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'పట్టణంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనిని సమయానికి పూర్తి చేసి, ప్రజలకు నాణ్యమైన సౌకర్యాలు అందించడమే లక్ష్యం. అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది సమన్వయంతో మరింత వేగంగా పనులు ముందుకు సాగాలి" అని పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఎస్ఈ (ఇంఛార్జి) రీటా, డిఈ లోవరాజుతో పాటు ఇంజనీరింగ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - కడియం : పుట్టినరోజు అంటే కేవలం వేడుకలు, ఆడంబరాలు మాత్రమే కాదని నిరూపిస్తూ, మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన యువ నర్సరీ రైతు వెన్నపు మణికంఠ స్వామి (అయ్యప్ప) అభినందనీయుడని రాష్ట్ర టిడిపి వైద్య విభాగం కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్, ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, రాష్ట్ర వైసీపీ కార్యదర్శి గిరజాల బాబు పేర్కొన్నారు. అయ్యప్ప పుట్టినరోజు సందర్భంగా కడియంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ గోరంట్ల స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో మేలు చేస్తాయని ఆయన అన్నారు. రాజమండ్రి గాంధీ హాస్పిటల్, శ్రీ మహేశ్వరి డెంటల్ కేర్, సాహితి కంటి ఆసుపత్రి వైద్యులు ఈ శిబిరంలో పాల్గొని ప్రజలకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. గ్రామీణ వైద్యులు వేదాంతం రవిప్రసాద్, వెలుగుబంటి నాని, చిక్కాల ఈశ్వరరావు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో యూరియా

విశాలాంధ్ర- కొవ్వూరు: రైతులకు సరిపడ్డ యూరియా అందుబాటులో ఉంది వ్యవసాయ సంచాలకులు సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. కొవ్వూరు మండలం మద్దూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంకు యూరియా తనిఖీలో భాగంగా శుక్రవారం మద్దూరు సొసైటీ లో తనిఖీలు చేశారు. అనంతరం వ్యవసాయ సహాయ సంచాలకులు సిహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ యూరియా రైతులకు అందుబాటులో వుందన్నారు. యూరియాలో నత్రజని 46% ఉంటుందని అవసరం మేరకే రైతులు వాడాలని తెలిపారు. వరికి చిరు పొట్ట దశలో 25 కేజీలు యూరియా, 25 కేజీలు పొటాష్ వాడాలని రైతులకు తెలిపారు. మద్దూరు పరిధిలో 6.75 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని శనివారం కొవ్వూరు 12.6 మెట్రిక్ టన్నులు వేములూరు 12.6 మెట్రిక్ టన్నులు దొమ్మేరు 20. మెట్రిక్ టన్నులు యూరియా వస్తుందని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి ఏ గంగాధర్, సొసైటీ అధ్యక్షులు నాయుడు వీర్రాజు సొసైటీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: కృషి పట్టుదల క్రమశిక్షణ కలిగి మంచి విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని తూర్పుగోదావరి జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి బి. శశాంక పేర్కొన్నారు. దేవరపల్లిలో శుక్రవారంస్థానిక బీహెచ్ఎస్ఆర్ అండ్ వివిఎం ఆనంద్ ఎడ్యుకేషన్ కళాశాలలో నీ ప్రభుత్వ బీసీ మహిళ హాస్టల్ విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలుఘనంగా జరిగాయి. ఈ ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు బాలికల బీసీ హాస్టల వెల్ఫేర్ ఆఫీసర్ ఆశావల్లి అధ్యక్షతన జరిగిన విద్యార్థుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ అవసరమని ముఖ్యంగా ఇంటర్ డిగ్రీ విద్యార్థులు 5 సంవత్సరాలు క్రమశిక్షణతో ఉండి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యలో ప్రావీణ్యం సంపాదించాలని అన్నారు. దేవరపల్లి విద్యదృష్టి పెట్టాలని ఇతర వ్యాపకాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని అన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 23 ప్రభుత్వ బీసీ బాలికల హాస్టల్స్ ఉన్నాయన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు సద్వినియోగం చేసుకొని లక్ష్యాలు ఎంచుకునే లక్ష్యసాధన దిశగా పయనించాలన్నారు. దేవరపల్లి ఎస్సై వి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకుంటే జీవితంలో అనుకున్న గమ్యస్థానం చేరుకుంటారన్నారు.కళాశాల కరస్పాండెంట్ డి సువర్ణ రాజు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు బీసీ బాలికల బీసీ హాస్టల్స్ లో ఫ్రెషర్స్ డే జరుపు కోవటం ఇదే ప్రథమమన్నారు. ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని విద్యలో విజ్ఞానాన్ని పెంపొందించుకొని వచ్చే అవకాశాలను సద్వినియం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులకు చదువుకున్న కళాశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలని అన్నారు. కళాశాల ఏవో డి ఆనంద ప్రసాద్ మాట్లాడుతూ తమ కళాశాలలో ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు అనేక మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి వీటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థితికి రావాలి కోరారు సమావేశానికి అధ్యక్షత వహించిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆశ వల్లి మాట్లాడుతూ బాలికలు హాస్టల్లో 200 మంది విద్యార్థులు ఉన్నారని వారికి అవసరమైన సౌకర్యాలను కల్పించడంతోపాటు విద్యలో మరింత ముందుకు వెళ్లేందుకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ముఖ్య అతిథులు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి శశాంకను దేవరపల్లి ఎస్సై వి సుబ్రహ్మణ్యం ను కళాశాలకరస్పాండెంట్ డి సువర్ణరాజును కళాశాల ఏవో డి ఆనంద ప్రసాద్‌ను బాలుర బీసీ సంక్షేమ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రమాదేవిని ఉపాధ్యాయుడు మేడికొండ బీసీ బాలికల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆశావల్లిని విద్యార్థులు ఘనంగా సత్కరించి జ్ఞాపకాలు అందజేశారు.

## ఉపాధ్యాయులే నవ సమాజ మార్గదర్శకులు

విశాలాంధ్ర - సీతానగరం: ఉపాధ్యాయులే నవ సమాజ మార్గదర్శకులు అని జ్ఞాననిధి పాఠశాల డైరెక్టర్ దాసరి మంగరాజు అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జ్ఞాననిధి ప్రైవేటు ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో పాఠశాల కార్యాండెంట్ దాసరి లక్ష్మి ప్రసన్న ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం తమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయ దంపతులను ఘనంగా శాలువ కప్పి పుష్ప మాలను వేసి, జ్ఞాపికలను, పూల మొక్కలను అందించి సత్కరించారు. ఈ సందర్భంగా మంగరాజు మాట్లాడుతూ నాటి నుంచి నేటి వరకూ సమాజంలో ఉపాధ్యాయులు నవ సమాజ మార్గదర్శకులుగా నిలుస్తు న్నారన్నారు. పాఠశాలలో విద్యార్థులకు సేవలు అందిస్తున్న అయ్యాలను, బస్ డ్రైవర్లను సత్కరించారు. అకాడమిక్ డైరెక్టర్ ప్రసాద్, ప్రధాన ఉపాధ్యాయులు ఫణీంద్ర, డేవిడ్ రాజు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బోరు పరిశీలన

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి పోలీస్ స్టేషన్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న డ్రైన్ బోరును దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు శుక్రవారం పరిశీలించారు. దేవరపల్లి మండల పరిషత్ బోరు నిర్మాణానికి రూ.5 లక్షలు, డ్రైన్ నిర్మాణానికి రూ.7 లక్షలు మండల పరిషత్తు నిధులు మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఎంపీపీ దుర్గారావు మాట్లాడుతూ మండల పరిషత్ నిధుల ద్వారా బోరు డ్రైన్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. బోర్ వేయడం జరిగిందని డ్రైన్ నిర్మాణ పనులు పూర్తవుతాయని ఎంపీపీ దుర్గారావు తెలిపారు. ఎంపీపీ దుర్గారావు వెంట వైసీపీ నేతలు పచ్చ రాంగోపాల్ దుగ్గిన గంగాధరరావు కామిశెట్టి దుర్గారావు వెలగా శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు

విశాలాంధ్ర - కడియం : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కడియం మండలం నుండి పలువురు ఉపాధ్యాయులు శుక్రవారం జిల్లా ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు. రాజమండ్రి ఆనం కళా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పి ప్రశాంతి సోము వీర్రాజు చేతుల మీదుగా అవార్డులు అందు కున్నారు. అవార్డులు అందుకున్న వారిలో మురమండ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయిని బి సుధ, కడియం జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి వై సూరిబాబు, సిహెచ్ రామకృష్ణం రాజు, వెంకాయమ్మ పేట ప్రాథమిక పాఠశాలనుండి ఎం బ్యూలా రత్నం, కడియం - 2 నుంచి కె గంగాభవాని, మురమండ నుంచి పి రమా నాగేశ్వర ఉన్నారు.

## క్రీడా కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - మామిడికుదురు : బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ పుట్టినరోజు వేడుకలు గురువారం అప్పనపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నాయకులు తులా బ్రహ్మాజీ ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. పుట్టినరోజు కేకు కట్ చేసి అభిమానులకి పంచారు. తులా బ్రహ్మాజీ సమకూర్చిన సుమారు ఆరువేల రూపాయల వ్యయం కలిగిన క్రీడా సామాగ్రి స్థానిక హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు భావరాజు సూర్యప్రకాశ్‌కి అందజేశారు. 4 షటిల్ బ్యాట్లు, కాక్, 2 టెన్నిస్ బ్యాట్లు,బాల్స్, 2 వాలీబాల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పి గన్నవరం నియోజవర్గం వైసిపి రైతు విభాగం అధ్యక్షులు తులా గోపాల కృష్ణ, గెద్దం వేంకటేశ్వర రావు, కంకిపాటి వేంకటేశ్వర రావు, తులా శ్రీనివాస్, మేడేపల్లి చిన్నా, బొలిశెట్టి శివ, బొంతు సూర్యభాస్కర రావు, తులా చిన్నా, పసుపులేటి మహాలక్ష్మి రావు, కంకిపాటి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## అనధికార లేఅవుట్లపై కఠిన చర్యలు

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో ఉన్న 14 మండలములలోని 231 గ్రామ పంచాయతీ సెక్రెటరీలకు అనధికార లే అవుట్ల పై కఠిన చర్యలు తీసుకొను విధానం మరియు భవన నిర్మాణ అనుమతులలో పాటించ వలసిన నియమనిబంధనలకు సంబంధించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భముగా వైస్-చైర్ పర్సన్, అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ మరియు జాయింటు కలక్టర్ నిశాంతి టి మాట్లాడుతూ అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలోను ఆన్ లైన్‌లో మాత్రమే భవన నిర్మాణ అనుమతులు ఇవ్వవలసి ఉంటుందని, అనుమతులు లేని భవన నిర్మాణములు మరియు అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారి అనుమతులు లేకుండా వేస్తున్న అనధికార లే-అవుట్లు అన్నిటిపైన కఠిన చర్యలు తీసుకొని అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, గ్రామముల ప్రణాళికా బద్ధమైన అభివృద్ధికి కృషి చేయాలని పంచాయతీ సెక్రెటరీలకు సూచించారు. ప్రభుత్వ అనుమతి పొందిన లే అవుట్ల ప్లాట్లు కొనుగోలు చేస్తే, సదరు ప్లాట్లలో రోడ్లు, కాలువలు, వీధి దీపాలు, పార్కులు ఏర్పాట్లు, మొదలగు అన్ని మౌలిక సదుపాయాలు ఉంటాయని, సదరు లే అవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేయడం వలన ప్రజలకు అన్ని సదుపాయాలు అందు బాటులో ఉంటాయని వారికి మేలు జరుగు తుంది అని తెలియజేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ఈ వ్యవస్థలో శాశ్వతంగా ఉంటారని ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి నిబంధన లకు అను గుణంగా పని చేయాలని తెలియ జేశారు. ఈ కార్య క్రమంలో డిస్ట్రిక్ట్ పంచాయితీ అధికారి. డి శాంత లక్ష్మీ ప్రసంగిస్తూ ప్రతి ఒక పంచాయితీ కార్యదర్శి కచ్చితంగా నిబంధనల ప్రకారం పని చెయ్యాలని, తప్పులు చేసి, క్రమ శిక్షణా చర్యలు తీసుకొనే పని కల్పించ వద్దు అని కోరారు. ఈ శిక్షణా కార్యక్రమం అమ్ముడు ప్లానింగ్ ఆఫీసర్ సత్యమూర్తి ద్వారా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమమునకు 231 పంచాయితీలకు సంబంధించిన పంచాయితీ సెక్రెటరీలు, జిల్లా పంచాయతీ అధికారి డి శాంత లక్ష్మి, ఏవో వివిఎస్ చిట్టి బాబు, ఏపీ వోపీ ఉమా మహేశ్వర రావు తదితరులు హాజరైనారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి

విశాలాంధ్ర- కొవ్వూరు : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మార్కెట్ కమిటీల ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం మార్కెట్ కమిటీలలో పనిచేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చైర్మన్ కె.ఆర్ సూర్యనారాయణ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఔట్సోర్సింగ్ యూనియన్ నాయకులు యూనియన్ నాయకులు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వము నుంచి మార్కెట్ కమిటీలలో పనిచేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ గురించి రిపోర్ట్ ఇమ్మని మార్కెట్ కమిటీలలో పనిచేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని వారికి మినిమం టైం స్కేల్ వర్తించేలాగా ప్రభుత్వానికి నివేదిక పంపించాలని మంత్రి కోరారని, తప్పనిసరిగా రెండు మూడు రోజులలో మార్కెట్ కమిటీలలో పనిచేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై సమగ్రమైన నివేదిక పంపించి వారికి తగు న్యాయం చేస్తామని మినిమం టైం స్కేల్ వర్తింప చేయాలని అలాగే ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా మనకు కూడా 62 సంవత్సరాలు రిటైర్మెంట్ వయసు వర్తింప చేయాలని అనేక సమస్యలతో కూడుకున్న వినతిపత్రము రాష్ట్ర కార్యవర్గం తరపున గతంలో ఇచ్చి ఉన్నాము. దాని గురించి వివరంగా గౌరవ అధ్యక్షులు కె.ఆర్ సూర్యనారాయణ దగ్గరుండి మంత్రి అచ్చం నాయుడుకి సమస్యలు వివరించి మంత్రి దగ్గర నుంచి హామీ తీసుకోవడం జరిగింది. ఖచ్చితంగా మార్కెట్ కమిటీలలో పనిచేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేలు వర్తింపచేసేలాగా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గం తరపున రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నక్కావెంకటరత్నం రాష్ట్రనాయకులు కృష్ణాజిల్లా అధ్యక్షులు కె.కోటేశ్వరావు పాల్గొన్నారు.

## గ్రామ కమిటీలతో అభివృద్ధి

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : గ్రామ కమిటీల ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. గత రెండు రోజుల నుంచి యు కొత్తపల్లి మండలంలో గ్రామ కమిటీలు వేసేందుకు మండలంలో ఉన్న. జనసేన పార్టీ సంబంధించి అందరితో వారి యొక్క అభిప్రాయాలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం శు క్రవారంనికి రెండు రోజు కొత్తపల్లి సురక్ష ప్యాలస్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. పూర్వం నుంచి సేవలందించిన జనసైనికులను సమావేశం ఏర్పాటు చేసి, కూటమి ప్రభుత్వం కలుపుకుంటూ కమిటీలు వేసేందుకు తమ పార్టీ అధినేత రాష్ట్ర డిప్యూటీ సీఎం, పిఠాపురం ఎమ్మెల్యే. కొణిదల పవన్ కళ్యాణ్ కమిటీలు వేమనట్లు కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ తెలియజేశారు. అదేవిధంగా పిఠాపురం నియోజకవర్గానికి శాశ్వత శాసనసభ్యుడుగా తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అని తెలిపారు. మొదట నుంచి పార్టీకి పనిచేసిన గ్రామ నాయకులు పేర్లను అధిష్టానానికి పంపడం జరుగుతుందని తదనంతరం పవన్ కళ్యాణ్ ప్రతి గ్రామంలో ఐదుగురు పేర్లు ప్రకటించిన గ్రామల అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల రామస్వామి,. మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు. జనసేన పార్టీని నియోజవర్గ సీనియర్ నాయకులు జ్యోతులు శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తికే సర్వేపల్లి ఆదర్శం : సీడీపీవో

విశాలాంధ్ర - జగ్గంపేట : సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తికి ఎంతో ఆదర్శమని జగ్గంపేట సిడిపిఓ పూర్ణిమ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా జగ్గంపేటలోని సిడిపిఓ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిడిపి మండల అధ్యక్షుడు జీను మణిబాబు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలు రేపటి పౌరులు అను సంకేతానికి ఉపాధ్యాయులు బోధించే పాటలేనని ఆయన అన్నారు. ఉపాధ్యాయుల బోధించే పాఠ్యాంశాల వల్లే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఫలితంగా దేశ అభివృద్ధి ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్ణిమ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి పునాది అంగన్వాడి కేంద్రాల నుంచి నేర్చుకునే బాలలే మొదటి సూత్రం అన్నారు. బాలలు అంగన్వాడీ కేంద్రాల నుంచి విద్యాభివృద్ధికి ముందుకు సాగుతారని ఆమె అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు నుంచి అన్ని విధాల సహాయ సహకారాలు అందుతాయన్నారు. కిర్లంపూడి, గండేపల్లి, జగ్గంపేట అంగన్వాడి కేంద్రాల టీచర్లు ఈ సందర్భంగా ఆమెను సన్మానించారు. ఫోటో ఉంది రైట్ అప్ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని సిడిపిఓ పూర్ణిమను సన్మానిస్తున్న దృశ్యం.

## గురువే దైవం :చప్పిడి

విశాలాంధ్ర - కాకినాడ : అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు మద్దా వికాష్ అధ్యక్షతన స్థానిక గాంధీ నగర్ పంటిమామిడి జంక్షన్ వద్ద గల అశ్విని హాస్పిటల్ నందు గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఇన్నర్ విల్ కమిటీ మెంబర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, విశిష్ట అతిథిగా అలయన్స్ క్లబ్స్ సౌత్ మల్టిపుల్ ట్రెజరర్ వనం శ్రీనివాసరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ఈ ప్రపంచంలో ఎలాంటి మనిషికైనా గురువు కచ్చితంగా ఉంటారని గురువు లేని మనిషి లేరని ఏ వృత్తిలోనైనా గురువును గౌరవించడం మన విధి అని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి నుండి భారత రాష్ట్రపతిగా మన దేశానికి ఎన్నో సేవలు అందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా గురుపూజోత్సవం నిర్వహించడం జరుగుతుందని, అంతటి మహోన్నత వ్యక్తి గుర్తుగా ఈ వేడుక చేసుకోవడం మన అందరి అదృష్టం అని అన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక డాక్టర్, లాయర్, పోలీస్, కలెక్టర్ అలా దేశాధినేతలు, ప్రధాన మంత్రులు ఎవరైనా సరే ఒకప్పటి శిష్యులే అని అటువంటి గొప్ప గొప్ప వ్యక్తులను తయారు చేసిన గురువులు అందరికీ గురుపూజోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెదపూడి ఎంఇఓ కాచిబట్ల సత్యనారాయణ, పెదపూడి హైస్కూల్ సోషల్ ఉపాధ్యాయులు గుండు విశ్వనాథం, సిబిఎం కాలేజ్ ప్రిన్సిపాల్ రేఖలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ అలై పెంకె శివకుమార్, రీజియన్ సెక్రెటరీ అలై శ్రీదేవి, డిసి అలై వనుం ఉపేంద్రనాథ్, క్లబ్ కార్యదర్శి అలై నీలపాల శ్రీనివా సరావు, క్లబ్ ఉపాధ్యక్షులు అలై కుమార్, కోశాధికారి అలై కొత్త శ్రీరాములు పాల్గొన్నారు.

## ఎల్ఐసి బీమా వార్షికోత్సవాలు

విశాలాంధ్ర - అమలాపురం : ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్ఐసి ఆఫ్ ఇండియా 69వ బీమ వారోత్సవాలా సందర్భంగా శుక్రవారం అమలాపురం బ్రాంచ్ కార్యాలయం ఆధ్వర్యంలో బ్రాంచ్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి నాయకత్వంలో హెల్త్‌వాక్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉద్యోగులు, డెవలప్మెంట్ ఆఫీసర్లు ఏజెంట్స్ హెల్త్ వాక్కు నిర్వహించి ఎల్ఐసి యొక్క ప్రాముఖ్యతను 69 సంవత్సరాల నుంచి సాధించిన ఘనతను, ఎల్ఐసి నూతన పథకాల వివరి స్తూ ప్రజలకు కరపత్రాలను అందించారు. అంబాజీపేట సాటిలైట్ బ్రాంచ్ మేనేజర్ కుమార్, ఏబీఎం మధుబాబు, డెవలప్మెంట్ ఆఫీసర్స్ రమేష్ బాబు, ఎన్ సుబ్రహ్మణ్యం, దుర్గాప్రసాద్, శ్రీకాంత్, ఆఫీసర్స్ శేషగిరి, స్వామి, శ్రీరాములు, చక్రవర్తి, స్టాఫ్ యూనియన్ నాయకులు అర్జున్, వీరేంద్ర, జీవిబి సత్యనారాయణ, ఏజెంట్స్ ఏ నాగేంద్ర కుమార్, శ్యాంబాబు, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా సూర్యప్రసాద్

విశాలాంధ్ర - కరప : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా కరప మండలం వేలంగి జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ నందు సోషల్ టీచర్‌గా పనిచేస్తున్న పట్టా సూర్యప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులకు కాకినాడ జేఎన్టీయూ నందు గురువులను ఘనంగా సత్కరించడం జరిగిందన్నారు. వేలంగి హైస్కూల్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నిక కావడం ఎంతో గర్వంగా ఉందని సూర్య ప్రసాద్ తెలిపారు. గ్రామ సర్పంచ్ నీలిమ రాజేష్, మెర్ల వీరయ్య చౌదరి, దా బోండా వెంకన్న రావు, దుస్సాల్వాలు కప్పి దంపతులు ధన లీల సూర్య ప్రసాద్‌లను ఘనంగా సత్కరించారు.

## వెంకన్నను దర్శించుకున్న రెడ్డి సుబ్రహ్మణ్యం దంపతులు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని వెనుకబడిన వర్గాల సంక్షేమ శాఖ (బీసీ) చైర్మన్ రెడ్డి అనంత కుమారి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు వారికి ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి దర్శనానంతరం పండితులు వేదాశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందజేసి ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు స్వామి వారి చిత్రపటం అందశారు. ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రేమికుల ఆత్మహత్య...?

విశాలాంధ్ర -కుక్కునూరు : ఓ వివాహితుడి మైనర్ బాలికతో నడిపిన ప్రేమాయణం కథ ప్రేమికుల ఆత్మహత్యతో ముగింపు పలికింది. ఈ విషాద ఘటన తెలంగాణ రాష్ట్రం భద్రాచలం పట్టణంలో జరిగింది. వివరాలు ప్రకారం..కుక్కునూరు మండలం పెదరాయిగూడెం గ్రామానికి చెందిన నడిపింటి. రవి(35) తెలంగాణ రాష్ట్రం అశ్వాపురం మండలానికి చెందిన ఓ మైనర్ బాలికతో ప్రేమాయణం కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ప్రేమికులు భద్రాచలం పట్టణంలోని ఓ లాడ్జీలో శు క్రవారం ఉదయం పాయిజన్ తీసుకొన్నారు. ఘటన స్థలంలోనే రవి అక్కడిక్కడే మృతిచెందాడని, గమనించిన లాడ్జీ సిబ్బంది బాలికను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. ప్రేమికుల కుటుంబ సభ్యులు. లాడ్జీ ఓనర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రియుడు రవికి గతంలోనే వివాహం జరిగింది. ముగ్గురు పిల్లలు ఉన్నారు. దీంతో ఇరువురి కుటుంబాల్లో విషాదం చోటుచేసుకుంది. ఈ విషయమై పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

## సమాజంలో గురువుల పాత్ర కీలకం : ఎమ్మెల్యే

**విశాలాంధ్ర - కొత్తపేట :** సమాజంలో గురువుల పాత్ర ఉన్నతమైనదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. స్థానిక క్రాంతి భారతి విద్యాసంస్థలో శుక్రవారం నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారత దేశ రెండవ రాష్ట్రపతి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహోన్నత తత్వవేత్త, మహా మనిషి భారత దేశ తొలి ఉపరాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా సేవలందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవం నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు. రాజమహేంద్రవరంలో ఉపాధ్యాయుడిగా ఒక ఏడాది పాటు ఆయన పని చేయడం మన గోదావరి తీర ప్రాంత వాసులందరికీ గర్వకారణమన్నారు. ఆయన తన జీవితకాలమంతా విజ్ఞాన వ్యాప్తికి కృషి చేశారని, వందకు పైగా పురస్కారాలు పొందారని కొనియాడారు. డా సర్వేపల్లి రాధాకృష్ణన్ బాటలో నేటి ఉపాధ్యాయులు పయనించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. సమాజంలో గురువుల పాత్ర ప్రధానమైనదని, సమాజంలో ఎన్నో వృత్తులు ఉన్న ఉపాధ్యాయ వృత్తికి దక్కే గౌరవం అన్నిటికన్నా గొప్పదన్నారు. తన గురువైన సుందరం మాస్టారు ఆశీస్సులతో తాను ఎమ్మెల్యే అయ్యానని గుర్తు చేసుకున్నారు. తనకు విద్యాబుద్ధులు చెప్పిన గురువులందరూ తనకు ఆరాధ్యులని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. రాజకీయాలంటే తెలియని వయసులోనే తనను నీవు ఎమ్మెల్యే అవ్వాలి అంటూ సుందరం మాస్టారు దీవించారని, ఆయన దీవెనలతో కొత్తపేట ప్రజల ఆశీస్సులతో తాను ఎమ్మెల్యే కావడం జరిగిందన్నారు. గురువు ఆశీర్వాదం ఎంత గొప్పదో ఈ సంఘటన ద్వారా తెలుస్తుందన్నారు. సాంకేతికత, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటివి పెరిగిపోతున్న ప్రస్తుత కాలంలో ఉపాధ్యాయులు సైతం మరింతగా అప్డేట్ అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులను చూసి పిల్లలు ఏ విధంగా నడవడిక నేర్చుకుంటారో, అదేవిధంగా గురువులను చూసి నడవడికను రూపొందించుకుంటారని, కనుక ఉపాధ్యాయులు ఎంత ఆదర్శంగా ఉంటే విద్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళతారని తెలిపారు. కొత్తపేట పరిసర ప్రాంతాల్లో క్రాంతి భారతి విద్యా సంస్థల సేవలు ప్రశంసించదగ్గవన్నారు. అనంతరం ఎమ్ఈవో హరిశ్చంద్రప్రసాద్ తో పాటుగా పలువురు ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూసి జయలక్ష్మి భాస్కరరావు, కంఠంశెట్టి శ్రీనివాస్, గనిశెట్టి వీరేష్, విళ్ళ మారుతీ పాల్గొన్నారు.

### 8న జాబ్‌మేళా

**విశాలాంధ్ర - కాకినాడ :** 'వికాస' ఆధ్వర్యంలో 8న 'వికాస' కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నారు. ఈ జాబేళాలో భారతి ఎయిర్టెల్ లిమిటెడ్ కంపెనీలో ప్రమోటర్, ఐసాన్ ఎక్స్పీరియన్సెస్ కంపెనీలో టెలి సేల్స్ రిప్రెజంటేటివ్, డెక్కన్ కెమికల్స్ ట్రైనీ (ప్రొడక్షన్ అండ్ మెకానికల్ మెయిన్టెనెన్స్), ఇసుజు, వియాష్ లైఫ్ సైన్సెస్, జెకె ఫిన్నర్, డిక్సాన్ కంపెనీల్లో టెక్నిషియన్, ఫాక్స్కాన్ కంపెనీలో మొబైల్ ఆపరేటర్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. ఈ ఉద్యోగాలకు ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లొమో, బి టెక్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులు. నెలకు రూ.12,000 నుంచి రూ. 20,000 వరకు జీతం, ఇన్సెంటివ్స్, ఆసక్తి గల అభ్యర్థులందరూ 8న సర్టిఫికెట్స్ జిరాక్స్‌తో హాజరు కావలెను. వివరాలకు 7799376222 www.vikasajobs.com సంప్రదించవలెను.

### అడబాల సేవలు అభినందనీయం

**విశాలాంధ్ర - కాకినాడ రూరల్ :** 365 రోజులు సామాజిక సేవలో తరించే సామాజికవేత్త అడబాల రత్న ప్రసాద్ సేవలు అభినందనీయమని విశ్రాంతి ఉపాధ్యాయులు పిల్లా భీమశంకర్ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో అంతర్జాతీయ చారిటీ దినోత్సవం పురస్కరించుకుని జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని మతాల సారాంశం, భక్తుడికి తప్పనిసరిగా ఉండాల్సిన లక్షణం సేవాభావమన్నారు. సేవ అంటే ప్రతి ప్రతిఫలాపేక్ష లేకుండా ఎదుటివారికి సహాయపడటమన్నారు. శరీరంలో ఊపిరి ఉన్నంతవరకు పవిత్రమైన కర్మలను ఆచరించడం ద్వారా జన్మని సార్థకత చేసుకోవాలని భీమశంకర్ తెలిపారు. ఇటీవల జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అడబాల అందుకున్నారన్నారు. ఆ అవార్డు అందుకోవడానికి నూటికి నూరు శాతం అడబాల అర్హులని భీమశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, ఓం నమశ్శివాయ, చింతపల్లి సుబ్బారావు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, జి కృష్ణమోహన్, ఎస్ నగేష్ పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేను కలిసిన ఆక్వా డైరెక్టర్ విత్తనాల

**విశాలాంధ్ర - కాట్రేనికోన :** ఆంధ్రప్రదేశ్ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ డైరెక్టర్‌గా నియమితులైన విత్తనాల నాగ శ్రీనివాసరావు శుక్రవారం ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు పదవి ఇప్పించిన ఎమ్మెల్యేకు శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాసరావుకు పూలమాలవేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి నాగిడి నాగేశ్వరావు, కాట్రేనికోన తెలుగుదేశం పార్టీ నాయకులు విత్తనాల వెంకటరమణ, జంగా శ్రీనివాసరావు, కాండ్రేగుల సత్యప్రసాద్, మోకా అప్పాజీ, కముజు లక్ష్మీరమణారావు పాల్గొన్నారు.

### డ్వాక్రా మహిళలకు ఉపాధి

**విశాలాంధ్ర - రాజోలు :** డ్వాక్రా మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ఎగ్ కార్ట్ ల వినూత్న పథకానికి శ్రీకారం చుట్టిందని రాజోలు ఎంపీపీ కడలి దుర్గా, గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రాజోలు మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో వారిరువురూ పాల్గొన్నారు. రూ.50 వేలు విలువైన ఎగ్‌కార్ట్‌ను సాయి సునంద డ్వాక్రా గ్రూపుకు చెందిన కాళ్ళ రామలక్ష్మికి అందజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ నిత్యం గుడ్ల వంటకాలతో పోషకాహారాన్ని అందిస్తూ మహిళలు రోజువారీ ఆదాయం పొందేందుకు ఎగ్‌కార్ట్‌లు దోహదపడతాయన్నారు. గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కూటమి ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. ప్రభుత్వం ఇస్తున్న పథకాలను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ పోలింగ్ బూత్ కన్వీనర్ చాగంటి స్వామి, మహిళా సమైక్య సమాఖ్య అధ్యక్షురాలు రేకపల్లి సత్యవేణి, కార్యదర్శి చింతపల్లి నాగలక్ష్మి, చింతా గంగాభవాని, ఏపీఎం భూపతి వర్మ, కూటమి నాయకులు, వీఓఎలు పాల్గొన్నారు.

### ఆదిత్య యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ 'రవీంద్ర'కి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ

**విశాలాంధ్ర - గండేపల్లి :** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఇసిఇ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న 'రవీంద్ర పిల్లి' అస్సాంలో ఎన్ఐటి సిల్చార్ నుంచి డాక్టరేట్ సాధించినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఐటి సిల్చార్‌లో ఇసిఇ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డా తృప్తి గోయెల్ నేతృత్వంలో డా ఆర్ మురుగన్ సహకారంతో రవీంద్ర పిల్లి సమర్పించిన 'థీసిస్ శీర్షిక: 'లివరేజింగ్ డీప్ లెర్నింగ్ టు ఎస్టాబ్లిష్ ది బ్రెయిన్ ఏజ్ గ్యాప్ యాజ్ ఎ క్రిటికల్ డయాగ్నొస్టిక్ బయోమార్కేర్ ఫర్ న్యూరో లాజికల్ డిజార్డర్' అనే అంశంపై డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. డా రవీంద్ర పిల్లి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్ శేషారెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రో ఎంబి శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ డా ఎస్ రమాశ్రీ, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డా రవి తంగజున్, రిజిస్ట్రార్ డా జి సురేష్, ఇసిఇ విభాగాధిపతి డా జి శ్రీదేవి, విభాగాల విభాగాధిపతులు ఉపాధ్యాయ సిబ్బంది డా రవీంద్ర పిల్లికు అభినందనలు తెలిపారు.

### ఉపాధ్యాయులు నవ సమాజ నిర్మాతలు

**విశాలాంధ్ర - ఏలేశ్వరం :** ఉపాధ్యాయులు నవ సమాజ నిర్మాతలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అనుసూరి నాగేశ్వరరావు కొనియాడారు. గురుపూజోత్సవం పరిష్కరించుకుని స్థానిక విశ్రాంత ఉద్యోగ సంఘ భవనంలో శుక్రవారం విశ్రాంత ఉపాధ్యాయులు ఉద్దరిగి సోమరాజు, ఎండి ఇబ్రహీం ఖాన్, పి జోగిరాజు, ఏబివి ప్రసాద్‌లను ఘనంగా సన్మానించారు.వసంత ప్రసాదరావు, వివిఎస్ అస్మంద్, తిరుపతిరావు, సిహెచ్ సత్య గాంధీ అన్నారు.

### గురువులకు సత్కారం

**విశాలాంధ్ర - కాకినాడ :** గురుపూజ దినోత్సవం సందర్భంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులైన పెంకె వెంకటరమణ, ఎన్ వీర రాఘవరావులను ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ సానా సతీష్ బాబు మరియు వారి సహచరులు, అభిమానులు, కార్యాలయ సిబ్బంది ప్రజా సమస్యలపై గొప్పగా స్పందిస్తున్నారని వీరందరి మధ్య ఈ సత్కారాన్ని పొందడం తమకు ఎంతో సంతోషంగా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం ఇన్చార్జ్ మేకా లక్ష్మణమూర్తి, మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాసరావు(బుజ్జీ), నులుకుర్తి వెంకటేశ్వరరావు, సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

#### ప్రజాదర్బార్‌కు వినతుల వెల్లువ

ప్రజల సమస్యల పరిష్కారం దిశగా కొప్పవరంలోని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయంలో శుక్రవారం 20వ ప్రజాదర్బార్ నిర్వహించారు. పింఛన్లు, విద్య, ఇళ్ల స్థలాలు, ఉపాధి, వైద్యం (CMRF)తదితర అంశాలకు సంబంధించి మొత్తం 44 అర్జీలు స్వీకరించగా, వాటిలో 8 అర్జీలను వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. 8 సంవత్సరాల పాప వైద్యం నిమిత్తం CMRF-LOC కొరకు లెటర్ తక్షణమే అందజేయడం జరిగిందని కార్యాలయ ఇన్చార్జ్ మేకా లక్ష్మణమూర్తి తెలిపారు. అరిగెల శ్రీనివాస్ (బుజ్జి) ఆనంద్ న్యూటన్, చింతపల్లి అర్జున్, ముత్యాల అనిల్, బండి నరేంద్ర, జున్నూరు బాబ్జి, నులుకుర్తి వెంకటేశ్వరరావు, పిఏ గౌరీ శంకర్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

### కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడిగా 'చిక్కం శ్రీను'

**విశాలాంధ్ర - కాట్రేనికోన :** ముమ్మిడివరం వెంకటేశ్వరా కోపరేటివ్ బిల్డింగ్ సొసైటీ ప్రెసిడెంట్‌గా పళ్ళ వారి పాలెం గ్రామ నివాసి చిక్కం శ్రీనివాసరావు నియమితులయ్యారు. డిస్ట్రిక్ట్ కోపరేటివ్ రిజిస్ట్రార్ ఏ రాధా కృష్ణారావు ఉత్తర్వులు జారీ చేసినట్లు సొసైటీ సెక్రటరీ కుచ్చర్లపాటి తాతం రాజు తెలిపారు. ఈ సందర్భంగా చిక్కం శ్రీనివాస్‌ని అమలాపురం ఎంపీ హరీష్‌మాధుర్, కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిరాజు, ముమ్మిడివరం జడ్పీటీసీ కుడిపూడి శంకర్రావు, ఎంపీపీ కోలా గంగా భవాని బాబ్జి, దాట్ల పృథ్వి, నలమాటి కొండలరావు, విళ్ల వీరాస్వామి నాయుడు, డా నారాయణ రాజు, వెత్సా బాబ్జి, కే రామ లింగేశ్వరరావు, కూటమి నాయకులు, పళ్ళవారిపాలెం గ్రామ ప్రజలుతో పాటు పలువురు అభినందనలు తెలిపారు.

### నేతలకు ఎమ్మెల్యే సత్కారం

**విశాలాంధ్ర - పెదపూడి :** పెదపూడి మండల మాజీ ఎంపీపీ జుత్తుక సూర్యకుమారికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆశీస్సులతో అనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కింది. శుక్రవారం రామవరంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని మార్కెట్ చైర్మన్ జుత్తుక సూర్యకుమారి మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అనపర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జుత్తుక సూర్య కుమారి, ఇటీవల నూతనంగా ఏపీ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి సత్య గౌరి, ఏపీ స్టేట్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన బిక్కవోలు మాజీ ఎంపీపీ బేరా వేణమ్మను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఉచిత వైద్య శిబిరం

**విశాలాంధ్ర - శంఖవరం :** కాకినాడ జిల్లా శంఖవరం మండలంలోని మండపం గ్రామ పంచాయతీలో టీడీపీ నాయకులు పోలం చిన్న ఆధ్వర్యంలో కత్తిపూడి రిఫరల్ 24 గంటల ఎమర్జెన్సీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయబడింది. ఈ శిబిరంలో 200 మందికి పైగా ప్రజలు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకొని, అవసరమైన మందులు కూడా ఉచితంగా పొందారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్, కంటి, చెవి, పిల్లల ఆరోగ్య సమస్యలు తదితర విభాగాల్లో రోగులకు చికిత్స అందించారు. రిఫరల్ హాస్పిటల్ వైద్యులలో డా వజ్రాని, డా విష్ణు, డా ఫరూక్‌లతో పాటు పారామెడికల్ సిబ్బంది పి సత్యనారాయణ, డి సత్తిబాబు సేవలు అందించారు. గ్రామం నుండి జర్త వెంకటరమణ, జర్త ముసలయ్య (ఆదివాసి నాయకులు), బత్తిన పోతురాజు మరియు ఇతరులు శిబిరం విజయవంతం కావడానికి సహకరించారు. టీడీపీ నాయకులు చిన్న మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడంలో రిఫరల్ ఆస్పత్రి వారు ఏర్పాటు చేసిన ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## లక్ష్మి తులసికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

విశాలాంధ్ర - సామర్లకోట : కాకినాడ జిల్లా ఏలేశ్వరం పట్టణంలోని గవర్నమెంట్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న సామర్లకోట నివాసి సామర్లకోట అడబాల లక్ష్మీ తులసి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కాకినాడలో జేఎన్టీయూ అల్యూమిని స్టేడియంలో నిర్వహించిన అవార్డు ప్రధానోత్సవంలో లక్ష్మీ తులసి ఉత్తమ పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, జేసి రాహుల్ మీనా, పెద్దాపురం, కాకినాడ రూరల్ ఎమ్మెల్యేలు నిమ్మకాయల చిన రాజప్ప, వనమాడి కొండ బాబు, జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా అందుకున్నారు. జిల్లాలోని అందరు శాసన సభ్యులు, విద్యాశాఖ అధికారులు పాల్గొనగా అవార్డు గ్రహీత లక్ష్మీ తులసి అడబాల కుమారస్వామి సతీమణి కావడంతో సామర్లకోట పట్టణ ప్రజలు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, సామర్లకోట టీడీపీ నాయకులు, కూటమి నాయకులు అభినందించారు.

## న్యాయం పోరాటం చేస్తా : ముదునూరి

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : తన తండ్రి పై తప్పుడు కేసులు పెట్టిన వారిపై న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తానని ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు, నరసాపురం పార్లమెంటరీ పరిశీలికులు ముదునూరి మురళి రాజు అన్నారు. మండలంలోని ధర్మవరంలో మురళి రాజు స్వగృహంలో ధర్మవరంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన విలేకరులు సమావేశంలో మురళి రాజు మాట్లాడుతూ 86 ఏళ్ల వయసు పైబడి అనారోగ్య పరిస్థితులతో కదలలేని స్థితిలో ఉన్న తన తండ్రిపై గ్రామ సచివాలయం మహిళా పోలీస్‌ను అడ్డం పెట్టుకొని అక్రమ కేసు పెట్టడం ప్రజలు సైతం తప్పుపడుతున్నారన్నారు. నేను సొసైటీలో అక్రమాలకు పాల్పడలేదని రాచపల్లి అరుణా చలేశ్వర ఆలయంలో ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నానని మురళి రాజు సవాలు చేశారు. మురళి రాజు తండ్రి రామరాజుకు మద్దతుగా మాజీ ఎమ్మెల్సీ అంగులూరి లక్ష్మి శివకుమారి, జడ్పిటీసీ బెహరా రాజరాజేశ్వరి, వైసీపీ రాష్ట్ర మహిళ నాయకురాలు జమ్ములమడుగు నాగమణి, మాకినీడి శేషు కుమారి, తదితరులు నాయకులు ముదునూరికి సంఘీభావం తెలియజేశారు.

## కౌలు రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర- ముసునూరు : భూమి కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసి నష్టాలు రావడంతో పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని కొర్లకుంట గ్రామంలో చోటుచేసుకుంది. ముసునూరు ఎస్ఐ ఎం చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం కొర్లకుంట గ్రామానికి చెందిన గంపా సాంబశివరావు (38) తనకున్న కొద్దిపాటి భూమితో పాటు మరికొంత భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేయగా గిట్టుబాటు ధర లేక పంట సరిగా పండక తీవ్రనష్టాలు రావడంతో అప్పులపాలై పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. బుధవారం పంటలకు వినియోగించవలసిన పురుగుల మందును సేవించి అపస్మారక స్థితిలోకి చేరుకోగా కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించగా అక్కడే మృతి చెందాడన్నారు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి : మంత్రి

విశాలాంధ్ర -నూజివీడు : నూజివీడు సబ్ కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా పౌరసరఫరాలు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యూఆర్ కోడ్ కలిగిన స్మార్టు రైసు కార్డులు పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్య అతిథిగా పాల్గొని స్మార్టు రైసు కార్డులు లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ అధికారం ఇస్తే అభివృద్ధి వైపు నడపాలని, విధ్వంసం వైపు కాదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని సమాజంలో గౌరవంగా జీవిస్తున్నారన్నారు. ఒక కిలో బియ్యం రూ.35లకు కొనుగోలు చేసి నిరుపేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం సుమారు రూ.14 లక్షలు కోట్ల అప్పుల చేసి రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని, ఇటువంటి పరిస్థితిలో ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, మంచి పరిపాలన దక్షత కలిగిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని పరిస్థితులను చక్కదిద్దుతూ సంక్షేమం, అభివృద్ధిని కొనసాగించడం ఎంతో గొప్ప విషయమన్నారు. అలాగే పెద్ద మొత్తంలో పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్న క్యాంటీన్లలో రూ. 5లకే భోజనం అందజేయడం ద్వారా ప్రతిరోజు సుమారు 2.50 లక్షల పేదవారికి ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. రైతాంగానికి ఒక సంవత్సరానికి రూ 20 వేలు పెట్టుబడి సాయం అందజేస్తామన్న హామీ అమల్లో భాగంగా తొలి విడతగా కేంద్ర, రాష్ట్ర సాయంగా రైతులకు రూ 7 వేలు అందచేశామన్నారు. ఆగస్టు 15వన స్త్రీ శక్తి పేరిట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై మహిళల్లో మంచి స్పందన వచ్చిందన్నారు. నేడు స్మార్టు రేషను కార్డులు పంపిణీ ద్వారా ఏ సమయంలోనైనా, ఎక్కడ నుండైనా రేషన్ పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. వృద్ధులకు, దివ్యాంగులకు, శివారు గ్రామాలకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీకి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రేషన్ డీలర్లకు మంచి గౌరవం కల్పించామని, లబ్దిదారులకు గౌరవ, మర్యాదలతో రేషను సక్రమంగా అందించాలని మంత్రి కొలుసు పార్థసారథి సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, వివిధ శాఖల అధికారులు, వివిధ మండలాలు ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ఎక్కువ సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### అర్హులకు స్మార్టు రైసు కార్డ్ పంపిణీ

విశాలాంధ్ర -ముసునూరు: ముసునూరు మండలం చిల్లబోయినపల్లి గ్రామంలో శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి మంత్రి కొలుసు పార్థసారథి అంజలి ఘటించారు. అనంతరం ఇంటింటికి వెళ్ళి స్మార్టు రైసు కార్డ్ పంపిణీ చేశారు. ఇంటి సమస్యలు, గ్రామాల అభివృద్ధి, ఇంటి నిర్మాణాలు, కుటుంబ యోగక్షేమాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు డి.ప్రశాంతి, యంపిడివో బి.వి. సత్యనారాయణ,వివిధ శాఖల అధికారులు,కూటమి నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జాయింట్ కలెక్టర్‌గా మేఘ స్వరూప్ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : తూర్పుగోదావరి జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా వై. మేఘ స్వరూప్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రాజమహేంద్రవరం బొమ్మూరు కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో వేదమంత్రోచ్చరణల నడుమ శుక్రవారం ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతిని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి అభినందనలు తెలుపుతూ, జిల్లా పరిపాలనలో జాయింట్ కలెక్టర్ పాత్ర చాలా కీలకన్నారు. అభివృద్ధి, సంక్షేమ రంగాలలో జిల్లాని ప్రగతి పథంలో నడిపే దిశలో అన్ని శాఖలతో సమన్వయం కీలకం అన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో ప్రభుత్వ పథకాలు, ప్రజా సేవలు సమర్థవంతంగా అమలు చేయడానికి ఆయన తన వంతు కృషి చేయాలని సూచించారు. జిల్లాలోని ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కలిసికట్టుగా అడుగులు వేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో తన వంతు కృషి చేస్తానని, ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేస్తానని జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్ తెలిపారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో డిఆర్ఓ సీతారామమూర్తి, ఏవో అలీ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, ఏడి సర్వే బి. లక్ష్మీనారాయణ, డి ఐ పీఆర్వో కె లక్ష్మీ నారాయణ, డివిజనల్ పీఆర్వో లక్ష్మణా చార్యులు, కలెక్టరేట్ కార్యాలయ సూపరింటెండెంట్, సిబ్బంది తదితరులు నూతన జాయింట్ కలెక్టర్‌కు స్వాగతం పలికారు.

## అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

విశాలాంధ్ర - రాజోలు : ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల్లో వివిధ జిల్లాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురిని పోలీసులు అరెస్ట్ చేసారు. శుక్రవారం రాజోలు సర్కిల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి రాజోలు సిఐ టివి నరేష్ కుమార్, అమలాపురం క్రైమ్ సీఐ గజేంద్రం కుమార్ వివరాలను వెల్లడించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బివి కృష్ణా రావు ఆదేశాల మేరకు కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీ మోహన్ ఆధ్వర్యంలో దొంగతనాల పై నిఘా పెట్టి వరుస దొంగతనాలకు పాల్పడుతున్న రాజోలు మండలం బి సావరం గ్రామానికి చెందిన కట్టా అర్జున్, ఏలూరుకు చెందిన సోదెం మంగ ప్రసాద్, రాజమండ్రికి చెందిన షేక్ భాషీ కాకినాడకు చెందిన షేక్ అజీజ్‌లను అరెస్టు చేశారు. వీరి వద్ద 64 గ్రాముల బంగారం, రెండు కేజీల వెండి, 2.80 లక్షల నగదు మొత్తం 11 లక్షల 58 వేల 500 విలువ చేసే సొత్తు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై రాజోలు పోలీస్ స్టేషన్లో 3, తూర్పుగోదావరి జిల్లాలో 1, ఏలూరు జిల్లాలో 4, తెలంగాణ రాష్ట్రంలో 1 కేసుల నమోద య్యాయి. వీరిలో కట్టా అర్జున్‌పై పదికి పైగా దొంగతనం కేసులు ఉన్నాయి. వీరంతా వివిధ దొంగతనాల కేసుల్లో జైలుకు వెళ్లినపుడు అక్కడ పరిచయం అయ్యి బయటకు వచ్చిన తర్వాత చెడు వ్యసనాలకు బానిసలై మరలా దొంగతనాల బాట పడుతున్నారన్నారు. ఈ చోరీ కేసును చాకచక్యంగా చేధించిన రాజోలు సీఐ నరేష్ కుమార్, అమలాపురం క్రైమ్ సీఐ గజేంద్ర కుమార్, ఎస్ఐలు రాజేష్ కుమార్, పరదేశి, ఏఎస్ఐ బాలకృష్ణ, హెడ్ కానిస్టేబుల్లు శేఖర్ రాజు, కోళ్ల వెంకట రమణ, కానిస్టేబుల్లు అర్జున్, ఎం హరిబాబు, గుబ్బల సాయి కృష్ణ, బి ప్రసాద్, ఏ సుధాకర్, ఎల్ శ్రీను, ఆర్ ప్రసాద్, ఎం రమేష్, కిషోర్, రెడ్డి, ఆర్ శ్రీనులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## జామియా మసీదు అభివృద్ధికి కృషి : ఎంపీ

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జామియా మసీద్ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం జరిగిన ఈద్ మీలాదున్నబి వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఎంపి జామియా మస్జీద్‌కు విచ్చేశారు. మస్జీద్ కమిటీ అధ్యక్షులు ఎస్ ఏజాజుద్దీన్, జనసేన పార్టీ ముస్లిం మైనారిటీ కోఆర్డినేటర్ సయ్యద్ మొయినులు ఘన స్వాగతం పలికారు. మస్జీద్ ఆవరణలో ప్రవక్త మహ్మద్ 1500వ జయంతి సందర్భంగా ఎంపి కేక్ కట్ చేశారు. ఈద్ మీలాదున్నబి విశిష్టతను కమిటీ అధ్యక్షులు ఏజాజుద్దీన్ ఎంపికి వివరించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ, కాకినాడ పార్లమెంట్ పరిధిలోని ముస్లింలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మస్జీద్ అభివృద్ధికి ఎంపి కోటా నిధుల ద్వారా సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ అఫిలియేటెడ్ కాలేజీల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి హబీబ్ బాషా, ఇమామ్ అబ్దుల్ రజాక్ రిజ్వీ, కమిటీ సభ్యులు జుబేర్, సలీమ్, రబానీ, అజీజ్, జిలానీ, రహీం పాల్గొన్నారు.

## ఎరువులు సక్రమ పంపిణీకి చర్యలు : కలెక్టర్

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లాలో ఖరీఫ్-2025కు రైతులకు అవసరమైన ఎరువులు సక్రమంగా అందేలా చూసేందుకు జిల్లా స్థాయి, మండల స్థాయి మానిటరింగ్ అధికారులను, ఇంప్లిమెంటింగ్ అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఎరువుల సరఫరాపై నిరంతరం నిఘా, పర్యవేక్షణ ఏర్పాటు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టడం జరిగిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. తహసీల్దార్, ఎంపీడీవో, అగ్రికల్చర్ ఆఫీసర్లు మండల స్థాయిలో కో-ఆర్డినేషన్‌తో పనిచేయాలని, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, వీఆర్వో, మహిళా పోలీస్‌ల సహకారంతో ఎరువుల పంపిణీలో అవసరమైన డాక్యుమెంటేషన్ చేసి సక్రమంగా ఎరువులు అందే విధంగా చూడాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తహసీల్దార్ ప్రతి ప్రైవేట్ డీలర్‌షాపు వద్ద ఒక వీఆర్ఏను నియమించి ఎటువంటి అవకతవకలు జరగకుండా పర్యవేక్షించాలన్నారు. జిల్లా కోపరేటివ్ అధికారి, సీఈవో, పీఏసీఎస్ చివరి రైతు వరకు ఎరువులు అందించే వరకు అన్ని షాపులు 24x7 బేసిస్‌లో షాపులు తెరిచి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ల ద్వారా ప్రతి మండలంలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి రైతులకు ఎరువులు సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని, ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించిన ఎరువులు బ్లాక్ మార్కెట్ చేసినా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో ఎస్‌హెచ్‌ఓ, ఎంఏఓ, తహసిల్దార్, ఎంపీడీవో కలిసి మల్టీ డిస్పెనరీ టీం ఏర్పాటు చేసి ఈ టీములు ఆకస్మిక ఫీల్డ్ తనిఖీ చేసి షాపులు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను, ప్రైవేటు డీలర్స్ షాపులు పీఏసీఎస్ షాపులు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను తనిఖీ చేసి ఎక్కడ ఎరువులు అవసరమందో అవసరం మేరకు సరఫరా పర్యవేక్షణ చేసి రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. రైతులు ఎవరికైనా ఎరువుల సమస్య ఉన్నట్లయితే జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం ఫోన్ నెంబర్-8331056509కు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా 6న 600 మీం యురియా జిల్లాకు సరఫరా చేయడం జరుగుతుందన్నారు.